APBIL/26/A4072.

గోదావరి భవిష్యత్ వార్త

గోదావరి స్పెషల్ బులిటెన్

తెలుగు దినపత్రిక

సంపుటి : 1 | సంచిక : 56 | జూలై 18 శనివారం 2026 | పేజీలు : 8 | వెల : 2 రూ.

## బీటెక్ పూర్తి చేశారా? లెఫ్టినెంట్‌గా చేరే అవకాశం

ఇంజినీరింగ్ పూర్తి చేసిన యువతకు ఇండియన్ ఆర్మీ శుభవార్త చెప్పింది. షార్ట్ సర్వీస్ కమిషన్ ద్వారా ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్ల కోసం కొత్త నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నియామకాల ప్రత్యేకత ఏమిటంటే.. ఎలాంటి రాత పరీక్ష ఉండదు. బీటెక్‌లో సాధించిన మార్కుల ఆధారంగా అభ్యర్థులను షార్ట్‌లిస్ట్ చేసి, అనంతరం సర్వీసెస్ సెలక్షన్ బోర్డ్ ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేస్తారు. ఎంపికైన అభ్యర్థులకు శిక్షణ అనంతరం లెఫ్టినెంట్ హోదాలో నియామకం లభిస్తుంది. జీతభత్యాలు, అలవెన్సులతో కలిపి నెలకు సుమారు రూ.1.5 లక్షల వరకు ఆదాయం పొందే అవకాశం ఉంటుంది.

## ప్రేమోన్మాది ఘాతుకం..

తన ప్రేమను నిరాకరించిందని ఉన్మాదిగా మారిన యువకుడు.. రద్దీగా ఉండే బస్టాండ్‌లో యువతిని దారుణంగా హత్య చేశాడు. బాధితురాలు లావణ్యకు నిందితుడు చేతన్ వరసకు బంధువు అవుతాడని సమాచారం. అతను కొంతకాలంగా లావణ్యను ప్రేమిస్తున్నానంటూ వెంటపడుతుండగా, ఆమె అతని ప్రేమను నిరాకరించింది. దాంతో పగ పెంచుకున్న చేతన్, బంట్వాల్‌లోని రద్దీగా ఉండే కేఎస్ఆర్‌టీసీ బస్ స్టాండ్‌లో ప్రయాణికులు అందరూ చూస్తుండగానే లావణ్యపై దాడి చేసి ప్రాణాలు తీశాడు. బహిరంగ ప్రదేశంలో జరిగిన ఈ క్రూరమైన హత్య సంఘటన స్థానిక ప్రజలను షాక్‌కు గురిచేసింది. సమాచారం అందుకున్న పోలీసులు రంగంలోకి దిగి విచారణ ప్రారంభించారు. హత్యకు గల ఖచ్చితమైన కారణాల గురించి వివరాలను సేకరిస్తున్నారు. హత్య చేసిన వెంటనే దుండగుడు పారిపోయాడు. అతని కోసం అధికారులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, పెద్ద ఎత్తున గాలింపు చర్యలు చేపట్టారు. నిందితుడు చేతన్‌ను త్వరగా గుర్తించి.. కఠినమైన శిక్షపడేలా చేస్తామన్నారు అధికారులు. బంట్వాల్ ప్రాంతంలో రద్దీగా ఉండే బస్టాండ్‌లో ఈ ఘటన చోటు చేసుకోవడంతో చర్చనీయాంశంగా మారింది.

# అంతరిక్షంలోకి ప్రధాని మోదీ రాసిన పోస్ట్‌కార్డు..




స్కైరూట్ సంస్థ శనివారం 'మిషన్ ఆగమన్' పేరిట 'విక్రమ్-1' రాకెట్‌ను శ్రీహరికోట నుంచి అంతరిక్షంలోకి పంపనుంది. ఈ రాకెట్ సాంకేతిక పరికరాలతో పాటు ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా తన చేతులతో రాసిన ఓ పోస్ట్‌కార్డును కూడా అంతరిక్షంలోకి తీసుకెళ్లనుంది. ప్రధాని మోదీ ఆ పోస్ట్‌కార్డుపై 'వందేమాతరం' అని రాశారు. ఈ రాకెట్‌లో ప్రధాని మోదీ రాసిన పోస్ట్‌కార్డు మాత్రమే కాకుండా.. ఇస్రోకు చెందిన ప్రస్తుత, మాజీ చైర్మన్లు.. భారతీయ వ్యోమగాములు, స్కైరూట్ బృందం, ఇన్వెస్టర్లు, విధాన రూపకర్తలు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న శ్రేయోభిలాషులు రాసిన వందలాది చేతిరాత పోస్ట్‌కార్డులు కూడా అంతరిక్షంలోకి వెళ్లనున్నాయి.

# సీఎం చంద్రబాబు గుడివాడ పర్యటన

## హెలిప్యాడ్, సభా వేదికలు ఖరారు



కృష్ణా జిల్లా: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం గుడివాడలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా గుడివాడలో వేదికలను అధికారులు ఖరారు చేశారు. బైపాస్ రోడ్డు, ఇంజినీరింగ్ కళాశాల, ఏఎన్ఆర్ కళాశాలలో సీఎంఓ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఏఎన్ఆర్ కళాశాలలో హెలిప్యాడ్, ఎన్టీఆర్ స్టేడియంలో బహిరంగ సభకు ఏర్పాట్లను ఖరారు చేశారు. కలెక్టర్ డీకే బాలాజీ, ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఏర్పాట్లను పరిశీలించారు. బైపాస్ రోడ్డులో టీడీపీ ముఖ్య కార్యకర్తల సమావేశ వేదికను సిద్ధం చేయనున్నారు. గౌతమ్ పాఠశాల వద్ద స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొననున్నారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో మున్సిపల్ కౌన్సిల్ హాల్లో అధికార యంత్రాంగంతో కలెక్టర్ బాలాజీ సమావేశమయ్యారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమం విజయవంతానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సూచనలు చేశారు. సీఎం పర్యటనకు గంటల వ్యవధి మాత్రమే ఉండటంతో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో టీడీపీ నాయకత్వం ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తోంది.

# భారత్‌లో తొలి హైడ్రోజన్ రైలు.. జెండా ఊపి ప్రారంభించిన ప్రధాని మోదీ




భారతీయ రైల్వే చరిత్రలో మరో మైలురాయి చేరింది. దేశంలో హైడ్రోజన్‌తో నడిచే తొలి రైలును ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. హరియాణాలోని జింద్-సోనిపట్ మధ్య 89 కిలోమీటర్ల మార్గంలో ఈ రైలు ప్రయాణించనుంది. ఉత్తర రైల్వేలో ప్రయోగాత్మక ప్రాజెక్టుగా దీనిని ప్రవేశపెట్టారు. దేశ చరిత్రలోనే తొలిసారిగా హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్ సాంకేతికతను రైల్వేలో వినియోగిస్తున్నారు. హైడ్రోజన్ ద్వారా విద్యుదుత్పత్తి చేసి రైలును నడిపే ఈ సాంకేతికతను డీజిల్ ట్రైన్స్‌కు ప్రత్యామ్నాయంగా తీసుకొచ్చారు. ఈ ప్రాజెక్ట్‌లో హైడ్రోజన్ నిల్వ, ఇంధనం నింపే ప్రత్యేక సదుపాయాలనూ ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'హైడ్రోజన్ రైలు సేవలను ప్రారంభించిన దేశాల జాబితాలో భారత్ చేరడం గర్వకారణం. స్వచ్ఛమైన, సుస్థిర సాంకేతికతను రైల్వే రంగంలో విస్తరించేందుకు ఇది కీలక అడుగుగా నిలుస్తుంది' అని పేర్కొన్నారు.

# ఆ పాత్రకు స్ఫూర్తి వాంగ్‌చుక్ కాదు.. పుకార్లకు చెక్ పెట్టిన ఆమిర్ ఖాన్

బాలీవుడ్ స్టార్ హీరో ఆమిర్ ఖాన్ హీరోగా నటించిన 'త్రీ ఇడియట్స్' సినిమా దేశ వ్యాప్తంగా ఘన విజయాన్ని సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. 2009లో విడుదలైన ఈ సినిమాలో ఆమిర్ 'ఫున్సుఖ్ వాంగ్డు' పాత్రలో అద్భుతంగా నటించారు. లడఖ్‌కు చెందిన ఇంజినీర్, విద్యా సంస్కర్త, ఆవిష్కర్త సోనమ్ వాంగ్‌చుక్ జీవితం ఆధారంగానే ఫున్సుఖ్ వాంగ్డు పాత్ర తెరకెక్కిందని చాలా ఏళ్లుగా ప్రచారం జరుగుతోంది. దాదాపు 16 ఏళ్ల తర్వాత ఈ ప్రచారానికి ఆమిర్ ఖాన్ ఫులుస్టాప్ పెట్టారు. ఫున్సుఖ్ వాంగ్డు పాత్రకు సోనమ్ వాంగ్‌చుక్ జీవితానికి ఎలాంటి సంబంధం లేదని తేల్చి చెప్పారు.

# బీజేపీ 2/3వ వంతుమెజారిటీకి కాంగ్రెస్ మోకాలడ్డు !



దేశంలో ఏ అంశం మీద అయినా రాజ్యాంగ సవరణ జరగాలి అంటే మూడింట రెండు వంతుల మెజారిటీ అవసరం పడుతుంది. బీజేపీకి చాలా రాజ్యాంగ సవరణ ప్రతిపాదిత బిల్లులు ఉన్నాయి. బీజేపీ అజెండాలో అమ్ముల పొదిలో అనేక పెండింగు బిల్లులు కూడా ఉన్నాయి. దాంతో ఈ అరుదైన మ్యాజిక్ ఫిగర్ ని సాధించడం మీద బీజేపీ పెద్దలు ఫుల్ ఫోకస్ పెడుతున్నారు. బీజేపీ ఒక్కసారి కనుక లోక్ సభలో మూడింట రెండు వంతుల మెజారిటీని సాధించింది అంటే కనుక ఇక కమలానికి ఎదురులేని పరిస్థితి వస్తుంది. దాంతో తనకు కావాల్సిన బిల్లులను రాజ్యంగ సవరణలు చేయగలదు, దాని వల్ల దేశ రాజకీయ స్వరూప స్వభావాలలో కూడా కీలకమైన మౌలికమైన మార్పులు వస్తాయి. విపక్షాలకు కూడా ఇది అతి పెద్ద సవాల్ గా మారుతుంది. అందుకే దేశంలో విపక్షంలో పెద్ద పార్టీ ఇండియా కూటమిని నాయకత్వం వహిస్తున్న కాంగ్రెస్ బీజేపీ 2/3వ వంతు మెజారిటీని అడ్డుకుని తీరుతామని స్పష్టంగా చెబుతోంది. బీజేపీ తన ప్రయత్నాలలో తాను ఉంటే కాంగ్రెస్ బీజేపీకి ఈ రేర్ మ్యాజిక్ ఫిగర్ దక్కకుండా ఎత్తులు పై ఎత్తులు వేస్తోంది. తాజాగా పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ వ్యూహాత్మక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బీజేపీ మూడింట రెండు వంతుల మెజారిటీని సాధించేందుకు పడుతున్న శ్రమను చేస్తున్న ప్రయత్నాలను గట్టిగా విమర్శించింది. పూర్తి అప్రజాస్వామిక పద్ధతులలో బీజేపీ ఈ విధంగా చేస్తోంది అని కాంగ్రెస్ మండిపడింది. దీనిని తాము అడ్డుకుని తీరుతామని అంటోంది. బీజేపీకి పార్లమెంట్ లో రెండు వంతుల మెజారిటీ దక్కడం చాలా కష్టమని కూడా కాంగ్రెస్ నేతలు అంటున్నారు. తాము విపక్షాలను కూడగడతామని బీజేపీకి ఆ బిగ్ నంబర్ లేకుండా చేస్తామని కూడా స్పష్టం చేస్తున్నారు. డీఎంకే కీలకంగా : ఈ నేపథ్యంలో డీఎంకే కీలకంగా మారుతోంది. డీఎంకేకి 22 మంది ఎంపీలు లోక్ సభలో ఉన్నారు. తమిళనాడు ఎన్నికల తరువాత కాంగ్రెస్ అనుసరించిన విధానాన్ని నిరసిస్తూ ఇండియా కూటమి నుంచి డీఎంకే దూరం జరిగింది. పైగా ఎన్ డీయేకు చేరువ అవుతోంది అని కూడా ప్రచారం సాగుతోంది. దీంతో కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ వ్యూహాత్మక సమావేశంలో డీఎంకేని కూడా దగ్గరకు తీయాలని తీర్మానించారు అని అంటున్నారు. డీఎంకే ఇండియా కూటమి వైపు ఉంటే కనుక బీజేపీ బిల్లులు ఏవీ మూడింట రెండు వంతుల సంఖ్యాబలాన్ని సాధించలేవని కాంగ్రెస్ వ్యూహకర్తలు బలంగా నమ్ముతున్నారు. అంతే కాదు ఆప్ ని కూడా తమతో కలుపుకుని పార్లమెంట్ లో ఉమ్మడిగానే ఎన్డీయే మీద పోరాడాలని కాంగ్రెస్ తీర్మానించింది. బీజేపీ లెక్కలు ఇవేనా : ఇక చూస్తే బీజేపీ అన్ని విధాలుగా తన లెక్కలను సరిచూసుకుంటోంది. డీఎంకేని ఎలాగైనా తమ వైపు లాగాలని భావిస్తోంది. ఆ మీదట అన్ని న్యూట్రల్ పార్టీల మద్దతు తీసుకుంటే కనుక సులువుగా 362 నంబర్ కి చేరువ కావచ్చు అని భావిస్తోంది. సభ్లఓ 543 మంది సభ్యులు హాజరైతేనే 362 మంది మెంబర్స్ కచ్చితం అవుతారు. అందులో కొందరు సభ్యులు సభకు గైర్ హాజరు అయితే ఈ మ్యాజిక్ ఫిగర్ ఇంకా తగ్గిపోతుంది. అలా కూడా బీజేపీ పెద్దల వ్యూహాలు సాగుతున్నాయని అంటున్నారు. అయితే కాంగ్రెస్ మాత్రం బీజేపీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేసేందుకు అవసరమైన సంఖ్యా బలాన్ని దక్కనీయకుండా చేస్తామని దాదాపుగా శపథం పడుతోంది. దాంతో ఈసారి పార్లమెంట్ సమావేశాలు వెరీ ఇంట్రెస్ట్ అన్నట్లుగానే ఉండబోతున్నాయి.

# స్థానిక ఎన్నికల్లో కూటమి సీట్ల ఖరారు

## ఏ పార్టీకి ఎన్ని, ఇదీ ఫార్ములా..!!



ఏపీలో మరో ఎన్నికల సమరానికి రంగం సిద్ధం అవుతోంది. స్థానిక ఎన్నికల నిర్వహణకు కూటమి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. అందులో భాగంగా ముందుగా కూటమి పార్టీల సమన్వయం పైనా ఫోకస్ చేసారు. సీట్ల కేటాయింపు పైన ఒక ఫార్ములా సిద్ధం చేసారు. కూటమి పార్టీల్లోని కేడర్ క్షేత్ర స్థాయిలో సమన్వయంతో పని చేసి.. ఏకపక్షంగా విజయం సాధించాలని లక్ష్యంగా నిర్ణయించారు. ముందుగా మున్సిపల్.. ఆ తరువాత పంచాయితీ ఎన్నికల దిశగా కసరత్తు కొనసాగుతోంది. ఏపీలో స్థానిక ఎన్నికల పైన కూటమి కసరత్తు మొదలు పెట్టింది. క్షేత్ర స్థాయిలో మూడు పార్టీల కేడర్ ను ఇందుకు సిద్ధం చేస్తోంది. అందులో భాగంగా ఇప్పటికే సీఎం చంద్రబాబు పార్టీ కేడర్ కు సెప్టెంబర్ నుంచి ఎప్పుడైనా స్థానిక ఎన్నికలు జరిగే అవకాశం ఉందని.. ఇప్పటి నుంచే సిద్ధం కావాలని సూచించారు. తాజాగా మూడు పార్టీల నేతలు సమావేశం అయి.. సమన్వయం పైన చర్చ చేసారు. వచ్చే వారం మూడు పార్టీల నుంచి పార్లమెంటరీ నియోజకవర్గాల వారీగా సమన్వయ కమిటీలను ఏర్పాటు చేయాలని డిసైడ్ అయ్యారు. అదే విధంగా మండల స్థాయిలోనూ కమిటీల దిశగా ఆలోచన చేస్తున్నారు. అయితే, స్థానిక ఎన్నికలకు సహజంగానే పోటీ ఎక్కువగా ఉంటుంది. దీంతో.. ముందుగానే పార్టీలకు సీట్లు.. పోటీ పైన నిర్ణయం తీసుకోవాలని డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. చాశ్రీంశీ =ఘుస తల్లికి వందనం నిధుల జమ తేదీ ఖరారు, తొలిగా వారికే - రెండో విడత అప్పుడే..!! సీట్ల పంపకాల పై కొత్త ఫార్ములా స్థానిక ఎన్నికల్లో కూటమి పార్టీల సీటు షేరింగ్.. పోటీ పైన ఒక ఫార్ములా సిద్ధం చేసారు. ఈ మేరకు 80:15:5 నిష్పత్తిలో సీట్ల సర్దుబాటు ఉంటుందని, టీడీపీ 80 శాతం సీట్లు, జనసేన 15 శాతం, బీజేపీ 5 శాతం సీట్లలో బరిలోకి దిగుతాయని.. స్థానిక పరిస్థితులను బట్టి సర్దుబాటు చేసుకోవాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. తొలుత మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది.

# ఎల్‌నినో.. అంతిమంగా మన కొంపే ముంచుతోంది..




మన దేశంలో 'ఎల్‌నినో' అనే పేరు వినపడితే చాలు.. ఫైనాన్స్ కంపెనీల నుంచి సామాన్యుడి వంటగది వరకు అందరికీ చెమటలు పడుతుంటాయి. ఈసారి కూడా అదే జరిగింది. వాతావరణంలో వచ్చిన మార్పులు మన జేబులకు చిల్లు పెట్టడమే కాదు.. ఉచిత పథకాలకు కూడా గండి కొడుతున్నాయి. జేఎం ఫైనాన్షియల్ సంస్థ ఇచ్చిన తాజా రిపోర్ట్ చూస్తే.. ఇకపై సామాన్యుడు బతకాలంటే వాతావరణ శాఖ బులిటెన్లతో పాటు బ్యాంక్ బ్యాలెన్స్ కూడా రోజుకోసారి చెక్ చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చేలా ఉంది. ఎంతో ఆర్భాటంగా ప్రారంభమైన 'గృహజ్యోతి' పథకానికి ఇప్పుడు ఎల్‌నినో రూపంలో పెద్ద బ్రేక్ పడింది. నెలకి 200 యూనిట్ల లోపు వాడితే 'జీరో బిల్లు' వస్తుందని ఆశపడ్డ సామాన్యుడికి ప్రకృతి ఊహించని షాక్ ఇచ్చింది. వర్షాకాలంలో కూడాఎండలు దంచికొడుతుండటంతో.. ఫ్యాన్లు, కూలర్లు, ఏసీలు రాత్రింబవళ్లు రయ్యిరయ్యిమంటూ తిరుగుతున్నాయి. ఫలితంగా కరెంట్ మీటర్లు కూడా ఉసేన్ బోల్ట్ కంటే వేగంగా పరుగెడుతున్నాయి. ఫలితం 200 యూనిట్ల లిమిట్ కాస్తా దాటిపోవడంతో చేతికి జీరో బిల్లు రావాల్సింది పోయి, 'తడిసి మోపెడయ్యే' అసలు బిల్లు వస్తోంది ఉత్తర తెలంగాణ పరిధిలోనే జూన్ నెలలో దాదాపు 4 లక్షల మంది ఈ పథకానికి దూరమయ్యారంటే పరిస్థితి ఎంత హాట్‌గా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఉచితంగా వస్తుందనుకున్న కరెంట్, ఇప్పుడు ఉసూరుమనిపిస్తోంది. ధరల దంచుడు.. అప్పుల తిప్పలు జేఎం ఫైనాన్షియల్ లెక్కల ప్రకారం, ఎల్‌నినో దెబ్బకు సగటు వర్షపాతం ఏకంగా -10.65-% కి పడిపోయే ప్రమాదం ఉందట. వర్షాలు లేక పంటలు పండవు, మార్కెట్‌లో కూరగాయల నుంచి పప్పుల వరకు అన్నీ 'బంగారం' ధర పలుకుతాయి. ఉక్కపోత భరించలేక కరెంట్ వాడకం పెరిగి, పవర్ గ్రిడ్‌లు లాగలేక చస్తుంటే బిల్లులు చూసి జనం నీరసించి పోతున్నారు. ఇక చిన్న, మధ్య తరహా పరిశ్రమల బాధలైతే వర్ణనాతీతం. వారికి బ్యాంకుల నుంచి లోన్లు దొరకడం కూడా గగనమేనని టాక్. ఇకనైనా మారదామా? నిపుణులు చెప్తున్న దాన్ని బట్టి చూస్తే, వాతావరణం మారినప్పుడు మనం కూడా మారక తప్పదు. ప్రభుత్వం పథకాల నిబంధనలు మారుస్తుందో లేదో పక్కన పెడితే మనమైతే ఇంట్లో లైట్లు, ఫ్యాన్లు పొదుపుగా వాడుకోవడం బెటర్. లేదంటే ప్రకృతి ఇచ్చే షాక్‌లకి సామాన్యుడి బడ్జెట్ అట్టడుగుకి పడిపోవడం ఖాయం. ఈ ఎల్‌నినో ఎఫెక్ట్ జూలైలో ఇంకెంతమందిని గృహజ్యోతికి దూరం చేస్తుందో చూడాలి.

# సులువుగా.. సులభంగా...



సర్ ప్రక్రియను ఆన్‌లైన్‌లో సులువుగా.. సులభంగా చేసుకునే అవకాశం కేంద్ర ఎన్నికల సంఘం కల్పించింది. ప్రస్తుతం ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమం జరుగుతోంది. ఇప్పటికే ఇంటింటా ఎన్యూమరేషన్ ఫారాలు ఇంటింటా సిబ్బంది అందజేశారు. ఎన్యూమరేషన్ వివరాలు 2002 ఓటరు జాబితాతో వివరాలు సేకరించి ఎన్యూమరేషన్ ఫారాలు నింపి బీఎల్‌వో వద్ద సమర్పించాల్సి ఉంటుంది. ఇందులో గంటల కొద్దీ వేచి చూడాల్సిన పరిస్థితి ఉండేది. ఇప్పుడు ఈ ప్రక్రియకు కేంద్రం ఎన్నికల సంఘం ప్రత్యామ్నాయంగా ఆన్‌లైన్‌లోనే దరఖాస్తులు చేసుకునేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందుకు ఓటరు తొలుత భారత ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్‌లోకి వెళ్లి అక్కడ ఓటరు ఐడీ నంబర్, రిజిస్ట్రర్ సెల్‌నంబరు నమోదు చేయాలి. వెంటనే ఓటీపీ వస్తోంది. ఈ ఓటీపీ ఎంటర్ చేసిన తర్వాత లాగిన్ కాగానే ఆన్‌లైన్‌లో ఫుల్ ఎన్‌రోల్‌మెంటు ఫారం ఎంచుకొని ఆ తర్వాత వెబ్‌పేజీలోకి మీ పాత రికార్డులకు సంబంధించిన వివరాలు కన్పిస్తాయి. అవి సరి పోల్చుకుంటూ అడిగిన అవసరమైన తాజా సమాచారాన్ని నమోదు చేయాలి. వివరాలు సరిగ్గా పూర్తి చేశాక సిస్టం ఈ సైన్ పేజికి రీ డైరెక్టర్ చేస్తోంది. అక్కడి మీ ఆధార్ నంబరు ఆధారంగావచ్చే ఓటీపీ ద్వారా మీ ఫారం విజయవంతంగా అప్‌లోడ్ అయినట్టు ఎస్ఎం ఎస్ వస్తుంది. ఈ ఆప్షన్లు ప్రధానంగా ఓటరు జాబితా, ఆధార్ కార్డులోని పేరు సరి పోలిన ఓటర్లు ఈ ఆన్‌లైన్ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చు. ఓటర్లు తమ ఓటరు ఐడీ కార్డుతో సెల్ నంబర్లు అనుసంధానం కాక పోతే మొదటగా అదే పోర్టల్‌లో ఫారం-8 పూర్తి చేసి అనుసంధానం చేసుకోవల్సి ఉంటుంది. ఈ విషయమై తహసీల్దార్ సూర్య ప్రకాష్‌ను వివరణ కోరగా, బీఎల్‌వోలు ప్రతి ఇంటికి వచ్చి ఎన్యూమరేషన్ ఫారం అందిస్తున్నారని చెప్పారు. ఓటరు ఆన్‌లైన్‌లో చేసుకునేందుకు కేంద్ర ఎన్నికల సంఘం అవకాశం కల్పించిం దని వివరించారు. వెబ్‌సైట్‌లో పూర్తి వివరాలతో కూడా సులభంగా చేసుకోవచ్చునని తెలిపారు.

# బూజు పట్టిన భావాలను దులిపేద్దాం!!

ఎక్కడ స్త్రీ పూజింపబడుతుందో అక్కడ ప్రాంతం సస్యశ్యామలంగా అలరారుతుంది అంటారు మన పెద్దలు. మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్య దేవోభవ అంటూ మొదటి స్థానాన్ని తల్లికే ఇచ్చారు. కాని నేటి పరిస్థితులు చాలా దారుణంగా వున్నాయి.స్త్రీకి గౌరవం లేదు. భద్రత లేదు.ఆదరణ లేదు. ఆప్యాయతలు లభించడం లేదు. దుష్ట సాంప్రదాయాల ముసుగులో స్త్రీని అణచి వేసే ప్రయత్నం కొనసాగుతున్న తరుణంలో భారత రాజ్యాంగంలో అంబేద్కర్ లాంటి ఉద్దండులు కొందరు పూనుకుని స్త్రీకి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను ప్రసాదించారు. ప్రపంచంలోనే ఎత్తైన యుద్ధభూమి 'సియాచిన్ గ్లేసియర్'కి ఇండియన్ ఆర్మీలో తొలి మహిళా ఆఫీసర్‌గా మేజర్ ప్రియజింగన్ నియమితులై మహిళా శక్తిని చాటి చెప్పారు.అన్ని రంగాలలో స్త్రీలు ఎంతో ముందంజలో వుంటూనే పారిశ్రామిక వేత్తలుగాను, నిర్ణయాధికారంలోను స్త్రీలు తమ సత్తా చాటుకుంటున్న శుభతరుణంలో ఆఫ్గనిస్తాన్‌లో మగువలకు మాత్రం స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు కనుమరుగవుతున్నాయి.స్త్రీ ఒక్కతే బయటకు వెళ్ళకూడదు. పురుషుడు తోడుండాలి అనే కొత్తనిబంధనను అక్కడి తాలిబన్ల ప్రభుత్వం హుకుంజారీ చేయడం దురదృష్టకరమైన చర్యగా భావించాలి. వస్త్రాలంకరణ లోను, ఉద్యోగాలు చేయడం లోను కూడా వారికి స్వాతంత్ర్యం లేదు. కేవలం వంటింటికి పరిమితం చేశాయి అక్కడి చట్టాలు.భారతదేశంలో పుట్టినందుకు మనం చాలా అదృష్టవంతులమనే చెప్పాలి. ఒకప్పుడు మనకు అటువంటి దుష్టసాంప్రదాయాలు వున్నప్పటికి మన సంఘ సంస్కర్తలు చొరవతో ఆ బాధల నుండి బయటపడ్డాము. కాని మగువపై వస్తున్న అత్యాచారాలను చూస్తుంటే ఆఫ్టనిస్తాన్ స్త్రీల వలనే మన స్త్రీలకు అలానే చట్టం తేవాలేమో అనిపిస్తుంది. కొందరు ఆడపిల్లలకి ఆంక్షలు పెట్టినట్లు మగ పిల్లవానికి ఆంక్షలు పెట్టరు. ఆడపిల్లని అలా వుండకు,ఇలా వుండకు,అలా చెయ్యకు, ఇలా చెయ్యకు అంటూ ప్రతి విషయంలోనూ నిరుత్సాహ పరుస్తూ, మగపిల్ల వానికి పూర్తి స్వేచ్ఛనిస్తూ ఉంటారు.వాళ్లు స్వేచ్ఛను దుర్వినియోగం చేస్తూ సమాజానికి చీడపురుగుల్లా తయారవుతున్నారు. తల్లే ఆడపిల్లలకు దిశానిర్దేశం చేస్తూ సమస్య ఎదురైనపుడు చాకచక్యంగా మసులుకునే నేర్పును అలవరచాలి. మగపిల్లల్లో తల్లిపట్ల, అతని అక్క చెల్లెళ్ళు పట్ల వున్న భావాన్నే ప్రతీ మగువలోను చూసే విధంగా ఆ పిల్లవాడ్ని తల్లీ తయారుచేయాలి. మంచి బోధనలు చేస్తూ మగ పిల్లలను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రతి తల్లిపైన వుంది. గురువులు కూడా విద్యార్థులను సన్మార్గంలో నడిపించాలి. స్కూల్స్‌లోను, కాలేజీలలోను, స్పోర్ట్ క్లాసులు వున్నట్లు గానే కరాటే, మోటివేషన్ క్లాసులు నిర్వహిస్తూ వుండాలి. నీతి, నిజాయితీతో, దమ్ము, ధైర్యంతో రాజసంలా బతకాలనే బుద్ధిని వారిలో ప్రేరేపించాలి.మగువ లేనిదే మగవాని జీవితం నిరర్ధకం. అటువంటి మగువ పట్ల నిరంకుశంగా పురుషులు వ్యవహరించడం శోచనీయం.బూజు పట్టిన భావాలను దులిపేసే ప్రయత్నం చేస్తూ సభ్య సమాజంలో చీడపురుగులుగా మారకుండా, స్త్రీలను గౌరవిస్తూ, పూజిస్తూ ఆరాధిస్తూ, అభినందిస్తూ స్త్రీలకు విలువనిస్తూ, అన్ని దేశాలకు ఆదర్శంగా నిలిచేందుకు ప్రతి యువకుడు,పురుషుడు ప్రయత్నించాలి.



- గొర్రెల సత్యవతి, సెల్: 9492387819

# నో పార్కింగ్ సాపు యాజమానులదే బాధ్యత

## గోకవరం SI నాగమణి.



గోకవరం జూలై 17 జి ఎస్ బి వార్త : తూర్పు గోదావరి జిల్లా గోకవరం మండలం కేంద్రం లో రహదారులపై. ఇష్టాన్ ను సారంగా వాహనాలు నిలిపి ట్రాఫిక్ కి అంతరాయం కలిగిస్తే. ముఖ్యంగా రోడ్ పక్కన ఉన్న. సాపు యాజమానులదే బాధ్యత. వారి మీద కూడా. కేసు నమోదు చేస్తాం అని. ఎస్ఐ నాగమణి అన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఎక్కడ చూసినా రద్దీ ప్రదేశాల్లో నో పార్కింగ్ చేయడం అలాగే RTC కాంప్లెక్స్ బ్రాందీ షాపులు వద్ద కూడా ట్రాఫిక్ అంతరాయం కలుగుతుంది అని పోలీస్ స్టేషన్ కి సమాచారం అందిస్తున్నారు.. ముఖ్యంగా బస్ స్టేషన్ వద్ద దేవి చౌక్ కూడలి ఉన్న షాప్ ల దగ్గర. నో పార్కింగ్ చేయడం వల్ల. అంతరాయం కలుగుతుంది అందుకు గానూ షాప్ యజమానుల వాహనాలను ఎవరికి ఎటువంటి ఇబ్బంది లేకుండా నిర్ణీత పార్కింగ్ స్థలం లో నిలపాలి అని చూచించారు. ట్రాఫిక్ నియమాలు పాటించడం హెల్మెట్ ధరించడం. మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి చెయ్యడం. ప్రమాదం అని హెచ్చరించారు. ప్రతి రోజు సాయంత్రం ప్రత్యేక పోలీస్ డ్రైవ్ ఉంటుంది అని ఎక్కడైనా నో పార్కింగ్ చేసిన. తక్షణమే. చాలన విధించి. షాప్ ల మీద కూడా . కేసు నమోదు చేస్తాం అని. ఎస్ఐ నాగమణి. తెలిపారు.

# ముద్రగడకు సంతాపం తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ

గోకవరం జూలై 17 జి ఎస్ బి వార్త : కీ.శే. ముద్రగడ పద్మనాభం కు నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు కేంద్ర మాజీ మంత్రివర్యులు శ్రీ వీవీ పల్లంరాజు తో కలిసి ప్రగాఢ సంతాపం తెలియజేసిన జగ్గంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మరోతి శివ గణేష్. మాజీ మంత్రివర్యులు, "కాపు సామాజిక వర్గం హక్కుల సాధన" పోరాటయోధుడు కీర్తిశేషులు ముద్రగడ పద్మనాభ ం అకాల మరణం పట్ల వారి సమాధి వద్ద నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు కేంద్ర మాజీ మంత్రివర్యులు, సిడబ్ల్యుసి సభ్యులు శ్రీ వీవీ పల్లంరాజు తో కలిసి జగ్గంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మరోతి శివగణేష్ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీ వీవీ పల్లంరాజు మాట్లాడుతూ అలుపెరుగని పోరాటయోధుడు ముద్రగడ పద్మనాభం గారు అని, 1989 నుండి తమ రాజకీయ అరంగేట్రం నుండి శ్రీ ముద్రగడ పద్మనాభం గారితో అత్యంత సానిహిత్యం ఉందని, అంకితభావంతో ఆయన చేసిన ప్రజాసేవ ప్రజల గుండెల్లో నిత్యం ఉంటుందని, వారి అకాల మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నామని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మల్లిపూడి శ్రీరామచంద్రమూర్తి అనే రాంబాబు, ప్రత్తిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఉమ్మడి వెంకటరావు, ఎపిసిసి ఉపాధ్యక్షులు మట్టా శివ ప్రసాద్, పంతం నెహ్రూ, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుంప కొండబాబు యాదవ్, పోలిశెట్టి శ్రీనివాసరావు,కిర్లంపూడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుద్ధ యతిరాజులు, ప్రత్తిపాడు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ధర్నాలు కూడా శ్రీనివాస్, ఎనుముల రాజా, మేడిశెట్టి నారయ్య కాపు, పోతులూరు సూర్యప్రకాష్ రావు, అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



# నిట్ పరీక్షల్లో 549 వ స్థానం సాధించిన పెంటపల్లి విద్యార్థి




గోకవరం జూలై 17 జి ఎస్ బి వార్త : పెంటపల్లి గ్రామానికి చెందినమిర్తిపాటి సత్యనారాయణ మాస్టారు మనవడు 2026 సంవత్సరంలో జరిగిన నీట్ పరీక్షల్లో రాష్ట్ర స్థాయిలో 10 జాతీయ స్థాయిలో 549 ర్యాంక్ సాధించి గ్రామానికి మంచి పేరు తెచ్చాడు 2026 సంవత్సరం జరిగిన రాష్ట్ర ఎంసెట్ పరీక్షల్లో కూడా రాష్ట్రస్థాయిలో 12 తెలంగాణ రాష్ట్రంలో 9 వ రాంకు సాధించినాడు శ్రీకర్ తండ్రి శ్రీనివాస్ రాజమండ్రి శ్రీ చైతన్య కాలేజీలో ఎ జి మ్ గా వర్క్ చేస్తున్నారు తల్లి లక్ష్మీ పావని గృహిణి భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని కోరుకొంటూ ఈ సందర్భంగా తల్లితండ్రులు, గ్రామస్తులు అభినందించారు

# కాపు సామాజికవర్గం కాంగ్రెస్‌తో కలిస్తేనే సీఎం పదవి సాధ్యం




కాకినాడ సిటీ జూలై 17 జి ఎస్ బి వార్త :ముద్రగడ ఆప్తమిత్రుడి వ్యాఖ్యలు?రాష్ట్రంలో కాపు సామాజికవర్గం కాంగ్రెస్ పార్టీతో చేతులు కలిపితేనే ముఖ్యమంత్రి పదవిని దక్కించుకోగలదని ఒక ప్రముఖ రాజకీయ నేతవ్యాఖ్యానించారు. ఇటీవల మరణించిన ముద్రగడ ఆప్తమిత్రుడికి నివాళులర్పించిన ఆయన, సదరు నేత మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన సీఎం అవుతారని తాను భావించానని, ఎన్నో అంశాల్లో తమ ఇద్దరి మధ్య భావసారూప్యత ఉందని గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రస్తుత రాజకీయ, ఆర్థిక పరిస్థితులపై ఆయన చేసిన సంచలన వ్యాఖ్యల వివరాలు: కాపులకు సీఎం పదవి.. గత 80 సంవత్సరాల కాలంగా కాపు సామాజికవర్గం నుంచి ఎందుకు ఎవరూ సీఎం కాలేకపోతున్నారనే అంశంపై ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు త్వరలోనే 19 సంవత్సరాల సుదీర్ఘ కాలం సీఎంగా పనిచేసిన రికార్డును పూర్తి చేసుకోబోతున్నారని పేర్కొన్నారు. ప్రస్తుత రాజకీయ పార్టీల తీరుతో ప్రజలు తీవ్రంగా విసిగిపోయారని, అందుకే ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ పార్టీని కోరుకుంటున్నారని వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో కాపులు రాష్ట్రానికి సీఎం కాబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు.?కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు.. అయోధ్య నిధులపై సీబీఐ విచారణకు డిమాండ్. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం 12 ఏళ్ల పాలనా కాలాన్ని పూర్తి చేసుకోబోతోందని, కేవలం అయోధ్య పేరుతోనే బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. అయోధ్య నిధుల దుర్వినియోగంపై తక్షణమే సిబిఐ విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. దేశంలోని కోటీశ్వరులు బ్యాంకుల నుంచి రూ. 16 లక్షల కోట్లు రుణాలు తీసుకోగా, ఆ రుణాలను మోడీ ప్రభుత్వం రద్దు చేసిందని ఆరోపించారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ.. జగన్ కేసులపై స్పందన పడిపోతున్న విద్యా ప్రమాణాలు: రాష్ట్రంలో ప్రాథమిక, ఉన్నత విద్యా ప్రమాణాలు దారుణంగా పడిపోతున్నాయని, విద్యా వ్యవస్థలో తక్షణమే విప్లవాత్మక మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి సంబంధించిన అవినీతి కేసులు గత 16 ఏళ్లుగా సాగుతూనే ఉన్నాయని విమర్శించారు. ఈ కేసులపై తక్షణమే విచారణ పూర్తి చేసి, తప్పు జరిగితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# నూగిమామిడి రామాలయం అభివృద్ధికి కంబాల లక్ష రూపాయలు విరాళం



రంపచోడవరం జూలై 17 జి ఎస్ బి వార్త : పోలవరం జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం, గంగవరం మండలం నూగిమామిడి గ్రామంలోని శ్రీరామాలయం అభివృద్ధి పనులు కోసం విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు గారు లక్ష రూపాయలు విరాళాన్ని అందజేశారు. గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద ఆలయ కమిటీ సభ్యులకు ఈ విరాళాన్ని ఆయన చేతుల మీదుగా అందించారు. ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఏజెన్సీ ప్రాంతమైన నూగిమామిడి గ్రామానికి చెందిన బొగ్గుల కాటమరెడ్డి, నడిపూడి రాజ్ కుమార్ రెడ్డి, బొగ్గుల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు కంబాల శ్రీనివాసరావు గారి వద్దకు వచ్చి కోరారు. స్పందించిన ఆయన ఆలయ అభివృద్ధికి లక్ష రూపాయలు చెక్ ను కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయ అభివృద్ధి, హిందూ ధర్మ పరిరక్షణ, ఆధ్యాత్మిక కేంద్రాల బలోపేతానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విప్లవ్ కుమార్‌ను పరామర్శించిన మాల మహానాడు నాయకులు

ఐ. పోలవరం జులై 16 ( జియస్ బి వార్త) : ఐ పోలవరం మండలం కేసన కుర్రు గ్రామకాపురస్తులు మాల మహానాడు సీనియర్ నాయకులు జనిపల్లి విప్లవ కుమార్ తల్లి గారు కీ,, శే,, జనపల్లి సరస్వతి ఇటీవల స్వర్గస్తులైనారు విప్లవ కుమార్ కుటుంబానికి ఐపోలవరం మండల మాల మహానాడు నాయకులు వెళ్లి వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేసి సానుభూతిని వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల మాల మహానాడు అధ్యక్షులు రేవు శ్రీను మూలపర్తి శ్రీను గెల్లా శ్రీను ఎలిపే రాజేష్ మోకా వెంకట్ పి. ఆనంద్ కుమార్ కాశి వేణు కుమార్ పలువురు పరామర్శించారు



# జి.వేమవరం లో ప్రపంచ యువ నైపుణ్యాల దినోత్సవం



ఐ. పోలవరం జులై 16 ( జియస్ బి వార్త) : జి.వేమవరం లో ప్రపంచ యువ నైపుణ్యాల దినోత్సవం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఐపోలవరం మండలంజి. వేమవరం పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ వొకేషనల్ ఎడ్యుకేషన్లో గురువారం ప్రపంచ యువ నైపుణ్యాల దినోత్సవం సందర్భంగా పాఠశాలల్లో ప్రత్యేక కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఐ టి, బ్యూటీ అండ్ వెల్నెస్ గ్రేడ్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు విద్యార్థిని విద్యార్థులు తమ తమ విభాగాల వారీగా డ్రాయింగ్ క్విజ్ ప్రాజెక్ట్ వర్క్ వివిధ నైపుణ్యాల ఆధారంగా కార్యక్రమాలను ప్రదర్శించి తమ ప్రతిభను చాటుకున్నారు ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో నైపుణ్యాల పట్ల అవగాహన పెంపొందించడంలో వారి భవిష్యత్తు ఉద్యోగాలఅవకాశాలు ప్రాధాన్యతలను సృజనాత్మకతను మరియు ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్ మరియు బహుమతులు ప్రధాన ఉపాధ్యాయులు సుభద్ర లక్ష్మీదేవి ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాసరావు చేతులు మీదుగా అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ బసవ అప్పారావు గారు,ఎస్ఎంసి సభ్యులు, ఒకేషనల్ ట్రేడ్స్ అల్లవరపు ఉమామహేశ్వరి, బొంతు బేబీ మహాలక్ష్మి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

# కోనసీమ తిరుమల వాడపల్లిని టెంపుల్ టౌన్ గా అభివృద్ధి చేయాలి

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కోరిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



ఆత్రేయపురం ( జి ఎస్ బి వార్త) జూలై 17 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు గురువారం ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కొత్తపేట నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలపై ఆయనతో మాట్లాడారు. ముఖ్యంగా కోనసీమ తిరుమల వాడపల్లి క్షేత్రాన్ని టెంపుల్ టౌన్ గా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధి కోసం రూపొందించిన సమగ్ర ప్రణాళికను ఆయనకు అందజేశారు. అదేవిధంగా వాడపల్లి దేవాలయం వద్ద శ్రీనివాసం -2 వసతి గృహం నిర్మాణానికి టీటీడీ నిధులు మంజూరు చేయాలని కోరారు. ముఖ్యమంత్రితో చర్చించి నిధులు మంజూరు చేయాల్సిందిగా కోరారు. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# అనపర్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ గా మనోజ్ రెడ్డి



అనపర్తి జులై 17 (జి ఎస్ బి వార్త ) : అనపర్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జిగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తనయుడు నల్లమిల్లి మనోజ్‌కుమార్ రెడ్డి ని నియమిస్తూ పార్టీ రాష్ట్ర అధిష్టానం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీఅధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ తన పై ఉంచిన నమ్మకాన్ని ఒమ్ము కాకుండా కార్యకర్తలు అందరిని కలుపుకుని ముందుకు వెళ్తానని మనోజ్ రెడ్డి తెలిపారు. మనోజ్ నియామకం పట్ల ఆళ్ళ గోవిందు, వెలుగు బంటి సత్తిబాబు, పల్లి శ్రీనివాసరెడ్డి, కరకుదురు దత్తుడు, నల్లమిల్లి గోపాలకృష్ణారెడ్డి, నల్లమిల్లి సుబ్బారెడ్డి,తమలంపూడి సుధాకర్ రెడ్డి, కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను ), వైజాగ్ శ్రీను,మల్లిడి ఆదినారాయణ రెడ్డి, గొలుగూరి భాస్కర్ రెడ్డి (బాసి ), మేడపాటి అన్నవరం, హర్షం వ్యక్తం చేశారు.

# విద్యుత్ ఓసి ఉద్యోగుల సర్వసభ్య సమావేశం



**రాజమహేంద్రవరం, జులై 17** : స్థానిక మోరంపూడి లోని ఏ పి ఎస్ ఈ బి ఇంజనీర్స్ అసోసియేషన్ హాల్లో విద్యుత్ ఓసి ఉద్యోగుల సర్వసభ్య సమావేశం అసోసియేషన్ అధ్యక్షులు కెవివి రమణ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కే శ్రీనివాస్, డివి రంగారావు,కంపెనీ జనరల్ సెక్రటరీ తురగా రామకృష్ణ, ట్రాన్స్కో అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ డివి రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర సెక్రెటరీ జనరల్ శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఉద్యోగుల సమస్యలపై ఎప్పటికప్పుడు చర్చిస్తూ ఒక్కొక్కటిగా జీవోలు విడుదల చేయడం మంచి పరిణామమని అన్నారు. అదేవిధంగా విద్యుత్ సంస్థలో కూడా పిఆర్సీని అమలు చేయడం, డీఏలు విడుదల చేయడం వంటి వాటిపై విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ని కలిసి విజ్ఞాపన చేశామన్నారు. ఈ సమస్యలపై ఆయన సానుకూలంగా స్పందించారని త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం సంతోషకరమైన విషయం అన్నారు. కంపెనీ జనరల్ సెక్రటరీ మాట్లాడుతూ విద్యుత్ సంస్థలు 2004 వరకు ఉన్న ఉద్యోగులకు ఈపీఎఫ్ జిపిఎఫ్ అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రాజమండ్రి, కాకినాడ, అమలాపురం వివిధ జిల్లాల నుండి పెద్ద ఎత్తున ఉద్యోగులు అధికారులు హాజరయ్యారు. ఉమ్మడి జిల్లా నూతన కార్యవర్గం అధ్యక్షుడిగా పి.చక్రపాణి, కార్యదర్శిగా కె.వి. వి.రమణ, ట్రెజరర్ గా కే రామకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ గా డి. వీర్రాజు,అసోసియేట్ ప్రెసిడెంట్ గా జ్యోతుల వీరబాబు, జి రఘురామ్, కుమార్ తదితరులు నియమితులయ్యారు.

# శివారు భూములకు సైతం నీరందించటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**వైసీపీ హయాంలో నీటిపారుదల వ్యవస్థ పూర్తిగా దెబ్బతింది. - ఎల్ నినో ప్రభావంతో తలెత్తిన ఇబ్బందులను పరిష్కరించడానికి కృషి చేస్తున్నాం.**
**మంత్రులు నిమ్మల రామానాయుడు, వాసంశెట్టి సుభాష్, ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.**



ఆత్రేయపురం (జి ఎస్ బి ) వార్త జూలై 17 : కాలువ చివరి భూముల వరకు సాగునీరు అందించడమే లక్ష్యంగా అవిశ్రాంతంగా కృషి చేస్తున్నామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. లొల్ల లాకుల వద్ద ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, కొత్తపేట జనసేన ఇన్చార్జి బండారు శ్రీనివాస్, ఆకుల రామకృష్ణ, గుబ్బల శ్రీనివాసరావు తదితరులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ గోదావరి డెల్టా అంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గుండెకాయ లాంటిదని వ్యాఖ్యానించారు. 70 ఏళ్ల చరిత్రలో 15 వేల క్యూసెక్కుల నీరు గోదావరిలోకి జూలై నెలలో రావడం ఇదే ప్రథమమని నీటిపారుదల శాఖ అధికారులు తెలుపుతున్నారన్నారు. ఎప్పుడైనా గోదావరిలో నీటి ఇబ్బందులు ఎదురైతే సీలేరు నుంచి మార్చి,ఏప్రిల్ నెలలో నీటిని తీసుకుంటామని, అయితే ఇప్పుడు సూపర్ ఎల్నినో కారణంగా జూలై నెలలోనే 5000 క్యూసెక్కుల నీరుని సీలేరు నుంచి తీసుకుని గోదావరి డెల్టాకు పంపిస్తున్నామన్నారు. గోదావరిలో నీటిమట్టాలు ఏ మాదిరిగా అడుగంటాయో దీన్ని బట్టి అర్థమవుతుందన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అంటే ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వం అన్నారు. సంక్షోభం వచ్చింది అంటే కాలువల వద్ద, పొలాల వద్ద, గట్ల వద్ద తిరిగే నాయకత్వమే ఉంటుందన్నారు. అందుకనే నేడు ధవలేశ్వరం హెడ్ స్లూయిస్ దగ్గర నుంచి లొల్లలాకులు మొదలుకుని అమలాపురం,పి గన్నవరం, ముమ్మిడివరం శివారు ప్రాంతాల వరకు లాకులను, నీటిపారుదలను పరిశీలిస్తూ అధికారులకు అందరికీ సూచనలు చేస్తూ పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వర్షపాతం తక్కువ ఉన్న, గోదావరిలో నీటి పరిమాణం తక్కువగా ఉన్న, నీటిని అందించడానికి పరిపూర్ణమైన కృషి చేస్తున్నామని అయినా శివారు ప్రాంతాల్లో నీటి ఎద్దడి ఎదుర్కొంటున్నారన్నారు. అవసరమైతే వంతుల వారీ విధానాన్ని సైతం నీటిపారుదల సంఘాలు, రెవిన్యూ అధికారులు, రైతులతో సమన్వయం చేసుకోవాలని నీటిపారుదల శాఖ అధికారులకు సూచించినట్లు తెలిపారు. వైసీపీ హయాంలో నీటిపారుదల శాఖను పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు.రైతులు పదివేళ్ళు మట్టిలో పెడితేనే ప్రజల ఐదు వేళ్ళు నోట్లోకి వెళ్తాయనే ఉద్దేశంతో రైతుల పక్షాన కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. నిమ్మల రామానాయుడు రాష్ట్రమంతా పర్యటిస్తూ రైతుల కోసం ఎంతగానో శ్రమిస్తున్నారని ప్రశంసించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తాను విశ్రాంతి తీసుకోరని మంత్రులను, ఎమ్మెల్యేలను ఎవ్వరిని విశ్రాంతి తీసుకోనివ్వకుండా ప్రజల కోసం పనిచేయిస్తారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్, నిమ్మల రామానాయుడు నిత్యం శ్రామికుల్లా రాష్ట్ర అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తుంటే ఏదో ఆరోపణలు చేయాలి, వివాదాలు సృష్టించాలి అనే ఉద్దేశంతో వైసిపి నాయకులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ రైతులకు ఏ విధంగానైనా న్యాయం చేయాలనే ధోరణితో జలవనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు పనిచేస్తున్నారన్నారు. ఒక రైతు బిడ్డ జల వనరుల శాఖామంత్రి అయితే ఆ శాఖ పనితీరు ఎంత అద్భుతంగా ఉంటుందో నిమ్మల రామానాయుడు చేసి చూపిస్తున్నారన్నారు. ఎక్కడ రైతులకు ఇబ్బంది ఎదురైనా అక్కడకు ఆయన వెళ్లి సమస్యల పరిష్కారానికి అనునిత్యం కృషి చేస్తున్నారన్నారు. ఈరోజు పట్టిసీమ వల్ల కృష్ణ డెల్టా ఊపిరి పోసుకుందన్నారు. ధవలేశ్వరం బ్యారేజీ గేట్ల పునరుద్ధరణ పనులు చేపట్టడం, లొల్లలాకుల పునర్నిర్మాణానికి నిధులు కేటాయించడం వంటి చర్యలతో రాష్ట్రంలోనే జలకళ సంతరించుకునేలా కృషి చేస్తున్నారన్నారు. గోదావరి డెల్టా రైతులకు సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చేపట్టాల్సిన చర్యలపై స్వయంగా ఆయనే వచ్చి మోటార్ సైకిల్ పై పర్యటించి, పరిశీలన చేసి, క్షేత్రస్థాయిలో పరిస్థితులను కళ్ళారా చూసి దానికి తగిన పరిష్కారాలు అన్వేషించడం ఆయన యొక్క నిబద్ధతకు నిదర్శనమన్నారు. లొల్ల, మెర్లపాలెం రైతులకు ముంపు సమస్య ఉండగా, పంపింగ్ స్కీముల సమస్యలను సైతం పరిశీలించారన్నారు. బొబ్బర్లంక నుంచి మురమళ్ళ వరకు మోటారు సైకిల్ మీద ప్రయాణం చేసి రైతుల సమస్యలను మంత్రి తెలుసుకోవడం నిజంగా అభినందనీయమన్నారు. నీటి ఎద్దడి ఉన్నప్పుడు ప్రత్యామ్నాయ పంటల సాగుపై సైతం రైతులు దృష్టి పెట్టాలన్నారు. ప్రజలు కూడా కొన్ని అంశాలు గమనించాలన్నారు. కూటమి ప్రభుత్వం రైతులపై ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తుందన్నారు.

## గ్రీవెన్స్ సెల్‌లో 38 అర్జీలు స్వీకరించిన మంత్రి వాసంశెట్టి సుభాష్



కాజులూరు/రామచంద్రపురం, జూలై 17: రామచంద్రపురం నియోజకవర్గ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల విభాగం (గ్రీవెన్స్ సెల్) కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా మొత్తం 38 అర్జీలు అందాయి.అర్జీదారుల నుంచి నేరుగా వినతిపత్రాలను స్వీకరించిన మంత్రి సుభాష్, ప్రతి సమస్యను పరిశీలించి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రధానంగా ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, కొత్త పింఛన్లు, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై ప్రజలు అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలకు తొలి ప్రాధాన్యత ఇస్తూ వారి జీవితాల్లో ఆనందం నింపేందుకు కూటమి ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తోందన్నారు. గ్రీవెన్స్ సెల్‌కు వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు మంత్రి ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీపై ప్రత్యేక దృష్టి సారించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన అర్జీదారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో ఆర్డీవో ఆకస్మిక తనిఖీలు



పెద్దాపురం, జూలై 17, జి ఎస్ బి వార్త : పెద్దాపురం రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ) పి కృష్ణమూర్తి పెద్దాపురం పట్టణంలోని లూథరన్ పాఠశాల, మహాత్మా జ్యోతిబా పూలే (ఎంజేపీ) పాఠశాలను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మమేకమై వారి చదువులు, పాఠ్యాంశాలపై అవగాహన, పాఠశాలలో అందుతున్న సౌకర్యాల గురించి ప్రశ్నించి తెలుసుకున్నారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకం కింద విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని స్వయంగా రుచి చూసి నాణ్యతను పరిశీలించారు. పాఠశాలల నిర్వహణ, తరగతి గదులు, పరిశుభ్రత, తాగునీరు, పారిశుద్ధ్య సౌకర్యాలు తదితర అంశాలను పరిశీలించిన ఆర్డీఓ, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సురక్షితమైన, పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. అలాగే అధ్యాపకులు, సిబ్బందితో మాట్లాడిన ఆర్డీఓ, విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపు, పాఠశాల పరిశుభ్రత, మధ్యాహ్న భోజన నాణ్యత, విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, విద్యా కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి ప్రతి విద్యార్థికి మెరుగైన విద్యా వాతావరణాన్ని అందించేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం లో రెవెన్యూ సిబ్బంది, పాఠశాలల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ఆన్లైన్ ప్రారంభం



కాజులూరు (జి ఎస్ బి వార్త) 17 జూలై : కాజులూరు మండల రైతులకు తెలియజేయునది ఏమనగా, ఖరీఫ్ 2026 పంటకాలానికి సంబంధించి "ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన" పంటల భీమా పథకం నమోదు ఆన్‌లైన్ పోర్టల్ నందు ప్రారంభం కావడం అయినది. ప్రకృతి వైపరీత్యాలు, అకాల వర్షాలు, ఇతర కారణాల వల్ల కలిగే పంట నష్టాల నుండి రైతులకు ఆర్థిక భద్రత కల్పించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యం.?ప్రీమియం వివరాలు:ఒక హెక్టారుకి (2.5 ఎకరములకి) ఇన్సూరెన్స్ కంపెనీ చేయు భీమా మొత్తం 95000/- (1 ఎకరానికి 38000 భీమా మొత్తం). ఇందులో రైతు వాటా 2% అనగా హెక్టారుకి (1900/-) మరియు ఎకరానికి 760/- రూపాయలు రైతు వాటాగా చెల్లించవలసి ఉంటుంది.

వరి పంటకు ఇన్సూరెన్స్ కంపెనీ: కాకినాడ జిల్లాకి సంబంధించి " ఐ సి ఐ సి ఐ లంబార్డ్" భీమా కంపెనీ ద్వారా ఇన్సూరెన్స్ కవరేజ్ చేయబడుతుంది.గడువులి: జూలై 15 2026 నుండి ఆగష్టు 15 2026 వరకు మాత్రమే. కావలసిన పత్రాలు:1. ఆధార్ కార్డు

2.పట్టాదార్ పాస్‌బుక్3. బ్యాంక్ అకౌంట్4. మొబైల్ నంబర్ 5.ఏరియా సోన్ సర్టిఫికేట్ రైతులుగమనించవలసిన విషయాలు:

1. రుణం పొందిన రైతులు : మీరు బ్యాంకుల ద్వారా పంట రుణం ఎసిసి పొంది ఉన్నట్లయితే, మీ భీమా నమోదు ప్రక్రియ బ్యాంకుల ద్వారా ఆటోమేటిక్‌గా జరుగుతుంది. మీరు భీమా నుండి వైదొలగాలనుకుంటే గడువు తేదీకి కనీసం 7 రోజుల ముందే బ్యాంకుకు లిఖితపూర్వక దరఖాస్తు అందించాలి. లేనియెడల, భీమా ప్రీమియం మీ ఖాతా నుండి ఆటోమేటిక్‌గా కట్ అవుతుంది. 2.రుణం లేని రైతులు:?రుణం లేని రైతులు ఈ పథకంలో స్వచ్ఛందంగాచేరవచ్చు. మీరు మీ సమీపంలోని కామన్ సర్వీస్ సెంటర్ సిఎ స్సి మీ బ్యాంక్ శాఖ లేదా ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.ముఖ్య గమనిక : ఖరీఫ్ సీజన్ పంటలకు భీమా చేయించుకోవడం వల్ల మీ పెట్టుబడికి భరోసా లభిస్తుంది.

## జిబిఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డ్స్


D.S.VEERA PUJITHA


M.PRAGNA SHARIN

అనపర్తి జూలై 17 (జి ఎస్ బి వార్త ) : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటర్మీడియట్ లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రకటించే ఏపీ షైనింగ్ స్టార్స్ అవార్డ్స్ 2026 కు అనపర్తి జిబిఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎంపిక అయినట్లు ప్రిన్సిపాల్ పి ఆర్ ఎల్ స్వామి తెలియజేసినారు.ఇంటర్మీడియట్ ఎంపీసీ విభాగంలో డి ఎస్ వీర పూజిత 1000 మార్కులకు గాను 992 మార్కులు సాధించి ఈ అవార్డుకు ఎంపిక అయినది. అలాగే సీఈసీ విభాగంలో ఎం ప్రజ్ఞసరీన్ 1000 కి 961 మార్కులు సాధించి ఈ షైనింగ్ స్టార్స్ అవార్డ్స్ కు ఎంపికైనట్లు ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ తేతలి ఆదిరెడ్డి (కొండబాబు) ఇంటర్మీడియట్ అకడమిక్ డైరెక్టర్ జి. జగన్నాథరెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.పి అబ్బాయిరెడ్డి వీరంతా ఆ ఇరువురిని అభినందించి వారికి తర్ఫీదునిచ్చిన అధ్యాపక బృందాన్ని అభినందించారు. వీరి ఇరువురికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చే నగదు ప్రోత్సాహకము మరియు ఇతర ప్రోత్సాహకాలు లభిస్తాయి

## మరిడమ్మ అమ్మవారికి 30 గ్రాముల బంగారు కనురెప్పలు విరాళం



పెద్దాపురం, జూలై 17, జి ఎస్ బి వార్త : పెద్దాపురం గ్రామ దేవత శ్రీ మరిడమ్మ అమ్మవారికి పెద్దాపురం వాస్తవ్యులు పడాల దుర్గారావు, వారి సోదరులు పడాల కృష్ణ, దంపతులు శక్తి అమ్మవారి నిత్య అలంకరణ నిమిత్తం 30 గ్రాములు బంగారు కను రెప్పలు విరాళంగా బహుకరించారు. శుక్రవారం ఆలయంలో వాటిని దాతలు ఆలయ కార్యనిర్వహణ అధికారిణి, దేవాదాయ సహాయ కమిషనర్ కె విజయలక్ష్మి కి దాతలు అందజేశారు. అనంతరం దాతలకు అమ్మవారి చిత్ర పటం, ప్రసాదం అందించి ఆలయ అర్చకులచే వేద ఆశీర్వాదం అందజేశారు.

## ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణం పై అధికారుల వివరణ

**రాజమహేంద్రవరం, జులై 17 :** పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణం పై అధికారులు బిజెపి అగ్రనేతలకు వివరించారు. పోలవరం కుడి కాలవ, ఎడుమ కాలవ నిర్మాణం మ్యాప్ ఆధారంగా వివరించారు. పుష్కర లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం గురించి, ప్రాజెక్టు నిర్మాణం ఇప్పటి వరకు జరిగిన తీరు మరియు ఇతర విషయాలను అధికారులను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఇరిగేషన్ టన్నెల్ నెల రోజులలో పూర్తి అవుతుందని అధికారులు వివరించారు. రెగ్యులేటర్ వర్క్ కొంత పెండింగ్ ఉందన్నారు. పోలవరం ప్రాజెక్టు వద్ద 2,800 కోట్లతో నిర్మాణం అవుతున్న పవర్ ప్రాజెక్ట్ ను,ఆ ప్రాజెక్టుకు సంబంధించి పని జరుగుతున్న మొదటి యూనిట్ పనులను పరిశీలించడం జరిగింది. ఒకే సంవత్సరంలో పవర్ ప్రాజెక్ట్ పూర్తి అవుతుంది అని బిజెపి నేతలకు అధికారులు వివరించారు.



వార్త
18-07-2026

## వాడవాడలా వారాహీ అమ్మవారి పూజలు



వాడవాడలా వారాహీ అమ్మవారి పూజలు నిర్వహించుకునే విధంగా సామాన్యులు సైతం అమ్మవారి కృపాకటాక్షాలు పొందాలని కొవ్వూరు వారాహీ పీఠం వ్యవస్థాపకురాలు లక్ష్మీ ప్రసన్న అన్నారు. ఆషాఢ గుప్త నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం మూడో రోజు వారాహీ పీఠానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ ఆషాఢ గుప్త నవరాత్రి సందర్భంగా ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నామని చెప్పారు. భక్తితో అమ్మవారిని ఆరాధిస్తే ఆమె అనుగ్రహం ప్రతి ఒక్కరికీ లభిస్తుందని పేర్కొన్నారు. దేవీ నవరాత్రులు, గణేష్ నవరాత్రులు మాదిరిగానే వారాహీ అమ్మవారి ఆషాఢ గుప్త నవరాత్రి ఉత్సవాలు కూడా ప్రతి గ్రామంలో, ప్రతి కాలనీలో నిర్వహించే సంప్రదాయం రావాలని లక్ష్మీ ప్రసన్న ఆకాంక్షించారు. దీనివల్ల ధార్మిక చైతన్యం పెరగడంతో పాటు మరింత మంది భక్తులు అమ్మవారి కృపాకటాక్షాలు పొందే అవకాశం ఉంటుందని అన్నారు. వారాహీ పీఠంలో ప్రత్యేకంగా అలంకరించిన అమ్మవారి దర్శనం భక్తులను ఆకట్టుకుంది. ప్రత్యేక మండపం భక్తులతో కిటకిటలాడగా, పూజలు, హోమాలు భక్తిశ్రద్ధల మధ్య కొనసాగాయి. రానున్న రోజుల్లో వారాహీ అమ్మవారి మహిమలు మరింత విస్తృతంగా వెలుగులోకి వస్తాయని లక్ష్మీ ప్రసన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

## రావిపాటి శ్రీనివాసరావును ఆదర్శంగా తీసుకోవాలి...

### డి ఈ ఓ,కంది వాసుదేవరావు..



కోరుకొండ జూలై 17 (జి ఎస్ బి వార్త) : కోరుకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల విద్యాభివృద్ధి కొరకు స్వర్గీయ రావిపాటి శ్రీనివాసరావు చేసిన కృషి ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా విద్యాధికారి కంది వాసుదేవరావు పేర్కొన్నారు.ప్రభుత్వ ఉన్నత పాఠశాల కోరుకొండ నందు 13వ శ్రీ రావిపాటి శ్రీనివాసరావు ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మణికుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తూర్పుగోదావరి జిల్లా విద్యాశాఖ అధికారి కంది వాసుదేవరావు ముఖ్యఅతిథిగా హాజరై, 21 మంది విద్యార్థులకు 50వేల రూపాయలు క్యాష్ బహుమతి సర్టిఫికెట్ మెడల్స్ ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రావిపాటి శ్రీనివాసరావు జీవితాన్ని విద్యార్థులందరూ ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కుశలవదొర , రావుపాటి శ్రీనివాసరావు స్వచ్ఛంద సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి కోలా సత్యనారాయణ, సభ్యులు పుల్లెల గంగరాజు కాపు, కొడవటి సూర్యనారాయణ, కొడవటి మధుబాబు, కండబత్తుల అప్పల శ్రీనివాస్, శీలం వీరబాబు పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతకు దుర్గాబాయి దేశ్‌ముఖ్ సేవలు అనన్యం : ఎమ్మెల్సీ కర్రీ పద్మశ్రీ




కాకినాడ సిటీ జూలై 17 జి ఎస్ బి వార్త : భారతీయ మహిళా సాధికారత, విద్య, సామాజిక సంక్షేమ రంగాలలో దుర్గాబాయి దేశ్‌ముఖ్ అందించిన అపారమైన సేవలు చిరస్మరణీయమని, ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మనందరి బాధ్యతని ఎమ్మెల్సీ కర్రీ పద్మశ్రీ పేర్కొన్నారు. కాకినాడ విద్యుత్‌నగర్‌లోని ఐడల్ కాలేజీలో ఆల్ ఇండియా ఉమెన్స్ కాన్ఫరెన్స్ (ూ×ౌజ) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శైలజ శ్యామ్‌కు 'దుర్గాబాయి దేశ్‌ముఖ్ అవార్డు'ను ఎమ్మెల్సీ చేతుల మీదుగా అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కర్రీ పద్మశ్రీ మాట్లాడుతూ గ్రామీణ బాలికల విద్యకు ప్రాధాన్యత ఇవ్వడం, అట్టడుగు వర్గాలకు చెందిన మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారానే నిజమైన సాధికారత సాధ్యమవుతుందని అన్నారు. మహిళలపై జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా గళం విప్పాలని, చట్టపరమైన మార్గాల ద్వారా తమ హక్కులను సాధించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోూ×ౌజ అధ్యక్షురాలు భాను శేషు, అవార్డు గ్రహీత శైలజ శ్యామ్, కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ డి. శ్రీకాంత్, వి.వి. లక్ష్మి, డాక్టర్ మాధవిజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సప్తై కంపెనీ కార్మికునికి సహాయం

సామర్లకోట, జూలై 17, జి ఎస్ బి వార్త : సప్లయ్ కంపెనీలో పనిచేస్తున్న భరత్ అనే యువకుడు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్నందున సామర్లకోట సప్తై కంపెనీ యూనియన్ తరపున అతనికి రూ. 22,500 ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్బంగా సప్తై కంపెనీ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు పిల్లాడి రామకృష్ణ, అధ్యక్షులు మంచెం సాయిబాబు లు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా ఒక యువకుడికి అండగా నిలబడటం జరిగిందన్నారు. యూనియన్ నేతలు నిర్ణయం మేరకు ఆర్థిక సహాయాన్ని నిత్యవసర సరుకులను కూడా అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి తిరుమలేశెట్టి బుజ్జి, సహాయ కార్యదర్శి రవి, మాజీ కార్యదర్శి సత్యానందం, సభ్యులు శ్రీనివాస్, రాజబాబు, బాబి పాల్గొన్నారు.



## కాకినాడలో హెచ్.ఐ.వి. బాధితులైన గర్భిణీలకు పౌష్టికాహారం పంపిణీ




కాకినాడ సిటీ జూలై 17 జి ఎస్ బి వార్త : డిస్ట్రిక్ట్ ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజీ ఫర్ హెచ్ఐవి/ ఎయిడ్స్ మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో, 'చేయూత చారిటబుల్ సొసైటీ' సహకారంతో హెచ్.ఐ.వి.తో జీవిస్తున్న గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహార పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది. కాకినాడ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ (++ఎ) గైనకాలజీ డిపార్ట్‌మెంట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి (ఐవీఏూ) డాక్టర్ కె. అనిత చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సొసైటీ సహకారంతో ప్రతి నెల ఈ పౌష్టికాహారాన్ని అందించనున్నారు. ఈ సందర్భంగా జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్. లావణ్య కుమారి మాట్లాడుతూ, హెచ్.ఐ.వి బాధితుల్లో రోగనిరోధక శక్తి తక్కువగా ఉంటుందని, ముఖ్యంగా గర్భిణీలకు పౌష్టికాహారం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఏ.ఆర్.టి (ూ=ు) మందులతో పాటు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యకరమైన బిడ్డకు జన్మనివ్వవచ్చని, కాబట్టి ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా మందులు వాడాలని ఆమె సూచించారు. DMHO డాక్టర్ కె. అనిత మాట్లాడుతూ, గర్భిణీలు సక్రమంగా మందులు వాడడం వల్ల కాన్పు సమయంలో బిడ్డకు హెచ్.ఐ.వి సోకకుండా నివారించవచ్చని తెలిపారు. బిడ్డ పుట్టిన వెంటనే ఆరు వారాల పాటు 'నెవిరాపిన్' సిరప్ అందించాలని, అలాగే ఆరు నెలల వరకు తల్లిపాలు ఇవ్వడం వల్ల బిడ్డకు మంచి రోగనిరోధక శక్తి లభిస్తుందని వివరించారు. మహిళా శిశు సంక్షేమ అధికారిణి లక్ష్మి మాట్లాడుతూ, గర్భిణీలందరూ అంగన్‌వాడీ కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకుని ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మొదటి విడతగా 30 మంది గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ మరియు టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ ఎస్. చలమయ్య, జనరల్ మెడిసిన్ హెచ్.ఓ.డి డాక్టర్ సంతోష్ కుమార్, చేయూత చారిటబుల్ సొసైటీ ప్రతినిధి రవి, క్లస్టర్ ప్రోగ్రామ్ మేనేజర్ పి. బాలాజీ, దిశ క్లినికల్ సర్వీస్ ఆఫీసర్ ఏ. బుజ్జిబాబు, ఏ.ఆర్.టి సెంటర్ వైద్యులు డాక్టర్ ఎన్.ఎల్. స్రవంతి, డాక్టర్ రంభ శిల్ప, పాజిటివ్ నెట్‌వర్క్ ప్రెసిడెంట్ ఎం. రామ్మోహన్ మరియు ఏ.ఆర్.టి కేర్ అండ్ సపోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు

## పవన్ కళ్యాణ్ సంపూర్ణ ఆరోగ్యం కోసం ధన్వంతరీ ఆయుష్మాన్ హోమం

### తోట సుధీర్ జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు



కాకినాడ సిటీ జూలై 17 జి ఎస్ బి వార్త : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంపూర్ణ ఆరోగ్యంతో, యాక్టివ్‌గా పాలనా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆకాంక్షిస్తూ కాకినాడలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర సివిల్ సప్తై కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్ నివాసంలో శుక్రవారం ధన్వంతరీ ఆయుష్మాన్ హోమాన్ని భక్తిశ్రద్ధలతో జరిపారు. ఇదే రోజు తోట సుధీర్ జన్మదినం కావడంతో, తన పుట్టినరోజు వేడుకల సందర్భంగా ఈ ప్రత్యేక హోమాన్ని నిర్వహించడం విశేషం. వేద పండితులు శాస్త్రోక్తంగా హోమాన్ని నిర్వహించి, పవన్ కళ్యాణ్ ఆయురారోగ్యాలతో ఉండాలని, అలాగే రాష్ట్ర ప్రజలు క్షేమంగా ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమానికి నగరానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖులు హాజరై హోమాన్ని తిలకించారు.హోమం అనంతరం హాజరైన ప్రముఖులు తోట సుధీర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన ఆయురారోగ్యాలతో ఉంటూ, ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ పూజా కార్యక్రమంతో తోట సుధీర్ నివాసంలో పూర్తి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కొవ్వూరు వారాహీ పీఠంలో ఘనంగా ఆషాఢ గుప్త నవరాత్రి ఉత్సవాలు





కాకినాడ సిటీ జూలై 17 జి ఎస్ బి వార్త : సామాన్యులు సైతం వారాహీ అమ్మవారి కృపాకటాక్షాలు పొందేలా ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో, వాడవాడలా పూజలు నిర్వహించుకోవాలని కొవ్వూరు వారాహీ పీఠం వ్యవస్థాపకురాలు లక్ష్మీ ప్రసన్న పిలుపునిచ్చారు. ఆషాఢ గుప్త నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం మూడో రోజు వారాహీ పీఠానికి భక్తులు పోటెత్తారు. అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. గుప్త నవరాత్రుల సందర్భంగా పీఠంలో ప్రతిరోజూ శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహిస్తున్నట్లు లక్ష్మీ ప్రసన్న తెలిపారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం పీఠం ఆధ్వర్యంలో నిత్య అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. దేవీ, గణేష్ నవరాత్రుల తరహాలోనే వారాహీ అమ్మవారి ఆషాఢ గుప్త నవరాత్రి ఉత్సవాలను కూడా ప్రతి గ్రామంలో, ప్రతి కాలనీలో నిర్వహించే సంప్రదాయం రావాలని ఆమె ఆకాంక్షించారు. దీనివల్ల సమాజంలో ధార్మిక చైతన్యం పెరుగుతుందని పేర్కొన్నారు.పూర్ణ భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తే వారాహీ అమ్మవారి అనుగ్రహం ప్రతి ఒక్కరికీ లభిస్తుంది. రానున్న రోజుల్లో అమ్మవారి మహిమలు మరింత విస్తృతంగా వెలుగులోకి వస్తాయి.?ఉత్సవాల్లో భాగంగా పీఠంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించిన తీరు భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. పూజా మండపం భక్తుల కోలాహలంతో కిటకిటలాడగా,మంత్రోచ్చారణల మధ్య పూజలు అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగాయి.

## జగజ్జననిగా వారాహి అమ్మవారు దర్శనం



పెదపూడి (జి ఎస్ బి వార్త) : కాకినాడ జిల్లా పెదపూడి మండలం గొల్లలమామిడాడ బిక్కవోలు రోడ్ లో అయ్యప్ప మందిరంలో కొలువైన శ్రీ వారాహి అమ్మవారికి గుప్త నవరాత్రులలో మూడవరోజు ఈ జగత్తును రక్షించే తల్లిగా, లలిత అమ్మవారి సర్వ సైన్యాధ్యక్షురాలుగా, త్రిశూలధారణీ గా, శిష్ట రక్షణ, దుష్ట శిక్షణ కోసం జగజ్జనని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు త్రిపాటి పాండే, పద్మనాభచార్యులు ఆధ్వర్యంలో తెల్లవార ఝాము నుండి వారాహిమాలదారులకు భక్తులకు విశేషమైన కుంకుమ పూజలు నిర్వహించారు. శుక్రవారం కావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. హేమలత మిత్ర బృందం చే మణిద్వీప వర్ణన,లలితా సహస్రనామ పారాయణం, వారాహి అమ్మ మూలమంత్ర పారాయణం ఆద్యంతం భక్తులను విశేషంగా భక్తి తన్మయత్వంలో ముంచెత్తాయి. భక్తులకు అల్పాహారము అన్నప్రసాదాన్ని మల్లిడి శ్రీనివాసరెడ్డి లక్ష్మీకాంతం దంపతులు సౌజన్యంతో ఏర్పాటు చేసినట్లు కన్వీనర్ ద్వారంపూడి యువ రాజారెడ్డి తెలిపారు. కూటమి నాయకులు పడాల వెంకట రామారెడ్డి దంపతులు ప్రముఖులు వారాహి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆదివారం వారాహి అమ్మవారికి ప్రీతికరమైన పంచమితిది కావడంతో మహా కుంభాభిషేక కార్యక్రమాన్ని తలపెట్టినట్లు ఈ కార్యక్రమంలో స్థానిక తుల్య భాగ నది తీరం నుండి నదీ జలాలను తీసుకొచ్చి అమ్మవారికి అభిషేకించనున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి గొల్లల మామిడాడ పరిసర గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఆషాడ మాసంలో అమ్మవారికి సారే సమర్పించే కార్యక్రమాన్ని చేపట్టినట్లు యువరాజా రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క భక్తులు పాల్గొని అమ్మవారి కృపను పొందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ అధ్యక్షులు సత్తి భగవాన్ రెడ్డి, మండ రాజారెడ్డి, డి ఆర్ కె రెడ్డి, గురుస్వామి కొండారెడ్డి, చిన్న గురువు, మోహన రెడ్డి, రామకృష్ణారెడ్డి, సిద్ధార్థ సత్తిరెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సివిల్ సప్తై చైర్మన్ తోట సుధీర్‌కు జిల్లా రేషన్ డీలర్ల ఘన జన్మదిన శుభాకాంక్షలు!

### కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై డీలర్ల ప్రశంసలు



కాకినాడ సిటీ జూలై 17 జి ఎస్ బి వార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సివిల్ సప్తై కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్ జన్మదినాన్ని పురస్కరించుకుని కాకినాడ జిల్లా రేషన్ డీలర్ల సంఘం నాయకులు, పలువురు డీలర్లు ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు తోట సుధీర్ సమర్థ నాయకత్వం అందిస్తున్నారని వారు కొనియాడారు. పేద ప్రజలకు నాణ్యమైన నిత్యావసర వస్తువులు పారదర్శకంగా చేరేలా సివిల్ సప్తై శాఖలో చేపడుతున్న సంస్కరణలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. జిల్లా రేషన్ డీలర్ల సంఘం గౌరవ అధ్యక్షుడు తూము గాంధీ ఆధ్వర్యంలో నాయకులు, డీలర్లు తోట సుధీర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన ప్రజాసేవా దృక్పథం మరింత కాలం కొనసాగాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థను ఆధునికీకరించడం, డీలర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం, సంక్షేమ పథకాల అమలులో సమన్వయంతో వ్యవహరించడం వంటి అంశాల్లో ఆయన చూపుతున్న చొరవ అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షుడు తూము గాంధీ మాట్లాడుతూ రాష్ట్ర సివిల్ సప్తై వ్యవస్థ ప్రజలకు మరింత చేరువ కావడానికి తోట సుధీర్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారానికి ఆయన సానుకూలంగా స్పందిస్తున్నారని, భవిష్యత్తులో కూడా ఇదే విధంగా డీలర్లకు అండగా నిలవాలని ఆకాంక్షించారు.

డివిజన్ అధ్యక్షుడు కె. కృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పంపిణీ వ్యవస్థ విజయవంతం కావడంలో రేషన్ డీలర్ల పాత్ర అత్యంత కీలకమని, ఆ వ్యవస్థకు నాయకత్వం వహిస్తున్న తోట సుధీర్ మార్గదర్శకత్వంలో సేవలు మరింత మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. పిఠాపురం అధ్యక్షుడు ఎస్. రాంబాబు మాట్లాడుతూ ప్రజలకు సకాలంలో రేషన్ సరుకులు అందించడంలో డీలర్లు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్నారని, డీలర్ల సంక్షేమంతో పాటు ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగుతున్న చైర్మన్ తోట సుధీర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పలువురు ప్రముఖ రేషన్ డీలర్లు కూడా తోట సుధీర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. అర్బన్ డీలర్లు గ్రంధి శ్రీను, అంబటి శ్రీను, గుండు శ్రీను, గుప్త, 38 శ్రీనివాస్, జి.వి.ఆర్., ఎం. మహేష్ తదితరులు మాట్లాడుతూ రాష్ట్ర సివిల్ సప్తై వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా చైర్మన్ తోట సుధీర్ చేస్తున్న కృషి కొనసాగాలని ఆకాంక్షించారు. జిల్లాలో ప్రజా పంపిణీ వ్యవస్థను క్షేత్రస్థాయిలో విజయవంతంగా అమలు చేయడంలో రేషన్ డీలర్లు కీలక భూమిక పోషిస్తున్నారని నాయకులు పేర్కొన్నారు. ప్రతి నెలా వేలాది కుటుంబాలకు నిత్యావసర సరుకులను సకాలంలో అందించడమే కాకుండా, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో కూడా డీలర్లు ప్రజలకు సేవలందిస్తున్నారని వివరించారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా వ్యవహరిస్తున్న రేషన్ డీలర్ల సేవలను మరింత గుర్తించి, వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా నాయకులు కోరారు. తోట సుధీర్ జన్మదినం సందర్భంగా జిల్లా రేషన్ డీలర్ల సంఘం నాయకులు ఆయనకు దీర్ఘాయుష్షు, సంపూర్ణ ఆరోగ్యం, ప్రజాసేవలో మరిన్ని విజయాలు చేకూరాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా పలువురు రేషన్ డీలర్లు, సంఘం ప్రతినిధులు పాల్గొని ఐక్యతను చాటుతూ రాష్ట్ర సివిల్ సప్తై వ్యవస్థ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

## ముద్రగడ సేవలు చిరస్మర నీయం

అమలాపురం, జూలై 17: మాజీమంత్రి కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం సేవలు చిరస్మరనీయమని ఆయన అకాల మరణం తెలుగు రాష్ట్రాలకు తీరని లోటని రెడ్డిపల్లి, అమలాపురం, వెంకటేశ్వర కళాశాలలో జరిగిన సంతాప సభలో పలువురు వక్తలు విచారం వ్యక్తపరిచి ఆందోళన చెందారు. ఆయన చిత్రపటం వద్ద పూలమాలలతో నివాళులు అర్పించి పద్మనాభం జీవితమంతా ప్రజాసేవకై పని చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ అవార్డు గ్రహీత ఆంధ్రసేవ రత్న కరాటం ప్రవీణ్, ప్రైవేట్ కాలేజెస్ అసోసియేషన్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు కె. నరసింహారావు, డా.కే. మనోహర్, హ్యూమన్ రైట్స్ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి డా. రాయుడు శ్రీరామచంద్రమూర్తి, యాలంగి వరప్రసాద్, చోడే జాన్ పాల్, వెంకటేష్, శ్రీనివాస్, సంసోన్, వెంకట్, అరుణ్, భవాని, దివ్య, వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.



# సినీ కబుర్లు

## థియేటర్లు ఎందుకు దొరకడం లేదు? తమిళ ప్రేక్షకుల పల్స్ మిస్ అవుతున్నామా?



తమిళనాట తెలుగు సినిమాలకు థియేటర్లు దొరకడం లేదనే ఆవేదన వెనుక ఒక చేదు నిజం దాగుంది. తమిళ డిస్ట్రిబ్యూటర్లు థియేటర్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నా, అక్కడి ప్రేక్షకులు మన డబ్బింగ్ సినిమాలను చూడటానికి ఆసక్తి చూపించడం లేదు. దీనికి ప్రధాన కారణం థియేటర్ల కొరత కాదు, మన సినిమాల అనువాదంలో జరుగుతున్న పొరపాట్లు. తమిళ ప్రేక్షకుల సంస్కృతిని, వారి భాషా శైలిని పట్టుకోవడంలో మన మార్కెటింగ్, రైటింగ్ టీమ్స్ విఫలమవుతున్నాయనే కొత్త వాదన వినిపిస్తుంది.. కోలీవుడ్ నుండి టాలీవుడ్‌కి వచ్చే సినిమాలు ఇక్కడి నేటివిటీకి అద్దం పడతాయి. కానీ మన తెలుగు సినిమాలు తమిళంలోకి వెళ్లేటప్పుడు కేవలం మాటలను ఒక భాష నుండి మరో భాషలోకి మార్చినట్టు ఉంటున్నాయే తప్ప, వారి మనసులను తాకడం లేదు. తమిళ ప్రేక్షకులు భాషాభిమానం ఎక్కువ ఉన్నవాళ్లు. వారికి సినిమా చూస్తున్నప్పుడు అది తమ సొంత సినిమా అనే ఫీలింగ్ కలగకపోతే అస్సలు ఆదరించరు. మన రైటర్స్ అక్కడ కేవలం పదాలను మారుస్తున్నారు కానీ, భావాన్ని మార్చలేకపోతున్నారు. మిస్ అవుతున్న తమిళ నేటివిటీ, పాటల ప్రాణం: తమిళంలో సూపర్ హిట్ అయిన ఎన్నో సినిమాలు తెలుగులో ఎందుకు ఆడుతున్నాయంటే, ఇక్కడి లిరిక్ రైటర్లు పాటలను తెలుగు సంస్కృతికి తగ్గట్టుగా మారుస్తారు. కానీ మన తెలుగు పాటలు తమిళంలోకి వెళ్లేసరికి కేవలం డబ్బింగ్ పాటల్లాగే మిగిలిపోతున్నాయి. ఇక తమిళ ప్రేక్షకుల పల్స్, వారి రోజువారీ సామెతలు, హాస్యం వేరుగా ఉంటాయి. వాటిని స్టడీ చేయకుండా కేవలం సినిమాను అక్కడ రిలీజ్ చేస్తే థియేటర్లు ఖాళీగా ఉండటంలో ఆశ్చర్యం లేదు. ఇక "బాహుబలి", "పుష్ప" లాంటి సినిమాలు తమిళనాట ఆడటానికి కారణం వాటిలోని సార్వత్రికమైన ఎమోషన్స్ మరియు అక్కడి మార్కెట్‌పై ప్రత్యేకంగా పెట్టిన శ్రద్ధ. కానీ మిగతా మీడియం బడ్జెట్ సినిమాల విషయంలో మన మేకర్స్ కేవలం ఫార్మాలిటీ కోసం డబ్బింగ్ చెప్తున్నారు. ఇక కంటెంట్ అనువాదంలో వస్తున్న క్వాలిటీ లోపాల వల్లే తమిళ డిస్ట్రిబ్యూటర్లు మన సినిమాలు కొనడానికి, థియేటర్లు ఇవ్వడానికి వెనకడుగు వేస్తున్నారు. తమిళనాడులో మన సినిమాలకు మార్కెట్ పెరగాలంటే కేవలం థియేటర్లు కావాలని అడగడం సరిపోదు. తమిళ ప్రేక్షకుల పల్స్ అర్థం చేసుకుని, వారి సంస్కృతికి తగినట్టుగా రీ–రైటింగ్, డబ్బింగ్ క్వాలిటీని పెంచాలి. ఎప్పుడైతే మన సినిమా వాళ్లకు డబ్బింగ్ చిత్రంలా కాకుండా ఒక స్ట్రెయిట్ తమిళ సినిమా చూస్తున్న అనుభూతిని ఇస్తుందో, అప్పుడు థియేటర్లు వాటంతట అవే వెతుక్కుంటూ వస్తాయి.

## ఏడాదిలోపే చైల్డ్ ఆర్టిస్టులుగా కెరీర్ మొదలుపెట్టిన స్టార్ సెలబ్రిటీస్



సాధారణంగా నటన నేర్చుకోవడానికి ఏళ్లు పడుతుంది. కానీ కొందరు మాత్రం పుట్టిన కొద్ది నెలలకే, అసలు లోకం గురించిన స్పృహ కూడా లేని వయసులోనే కెమెరా ముందుకు వచ్చేశారు. ఊహ తెలియని ఆ పసి ప్రాయంలోనే వెండితెరపై కనిపించి, ఆ తర్వాత కాలంలో ఇండస్ట్రీని ఏలిన స్టార్ హీరో హీరోయిన్లుగా మారిన కొందరు అరుదైన సెలబ్రిటీల గురించి వింటే ముక్కున వేలేసుకోక తప్పదు. మరి కేవలం ఏడాది లోపు వయసులోనే చైల్డ్ ఆర్టిస్టులుగా ఎంట్రీ ఇచ్చిన ఆ అద్భుత తారలు ఎవరో ఇప్పుడు చూద్దాం.. ఊహ తెలియని వయసులోనే సిసింద్రీ హంగామా: అఖిల్ అక్కినేని పేరు చెప్పగానే మనకు వెంటనే గుర్తొచ్చే సినిమా "సిసింద్రీ" (1995). హాలీవుడ్ క్లాసిక్ 'బేబీస్ డే అవుట్' ఆధారంగా తెరకెక్కిన ఈ సినిమాలో నటించేటప్పటికి అఖిల్ వయసు కేవలం ఒకే ఒక్క సంవత్సరం. పట్టుమని పది అడుగులు కూడా సరిగ్గా వేయలేని ఆ వయసులోనే టైటిల్ రోల్ పోషించి, థియేటర్లలో ప్రేక్షకులతో విజిల్స్ వేయించారు అఖిల్. అలా ఏడాది వయసులోనే టాలీవుడ్‌లో ఒక సెన్సేషన్ సృష్టించిన రికార్డు అఖిల్ సొంతం. మూడు నెలల ప్రాయంలోనే కెమెరా ముందుకు శాలిని: మలయాళం, తమిళం, తెలుగు భాషల్లో హీరోయిన్‌గా ఎంతో మంది అభిమానులను సంపాదించుకున్న నటి శాలినీ అజిత్ (బేబీ శాలిని). ఈమె కేవలం 3 నెలల పసిపాపగా ఉన్నప్పుడే 'ఎంతరల్ తంగం' అనే మలయాళ చిత్రంతో కెరీర్ ప్రారంభించారు. ఇక ఆ తర్వాత 'జగదేకవీరుడు అతిలోకసుందరి' చిత్రంలో బాలనటిగా అద్భుతమైన నటనతో మెప్పించి, పెద్దయ్యాక స్టార్ హీరోయిన్‌గా కూడా తన ప్రత్యేక ముద్ర వేశారు. స్టంట్‌మన్‌ల పాలిట దేవుళ్లు ఈ స్టార్ హీరోలు తెలుగు, తమిళ ప్రేక్షకులకు ఎంతో సుపరిచితమైన నటి సుజిత కేవలం 41 రోజుల పసికందుగా ఉన్నప్పుడే 'ముంధానై ముడిచ్చు' అనే తమిళ సినిమాలో నటించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఇంత చిన్న వయసులో స్క్రీన్ షేర్ చేసుకోవడం నిజంగా ఒక అరుదైన రికార్డు. ఇక ఆ తర్వాత తెలుగులో చిరంజీవి క్లాసిక్ మూవీ 'పసివాడి ప్రాణం'లో మాటలు రాని మూగ అబ్బాయి పాత్రలో అద్భుత నటనతో ప్రేక్షకులను ఏడిపించేశారు. ఏడాది వయసులోనే ఎంట్రీ ఇచ్చిన మహారాణి మీనా దక్షిణాది చిత్ర పరిశ్రమలో కొన్నేళ్ల పాటు అగ్ర నాయికగా వెలిగిన నటి మీనా. ఈమె కూడా కేవలం ఒకే ఒక్క ఏడాది వయసు ఉన్నప్పుడు తమిళంలో శివాజీ గణేశన్ నటించిన 'నెంజంగల్' అనే సినిమాతో బాలనటిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు. ఇక అలా పసిపాపగా మొదలైన మీనా ప్రయాణం, ఆ తర్వాత రజనీకాంత్, చిరంజీవి, బాలకృష్ణ వంటి సూపర్ స్టార్స్ సరసన స్టార్ హీరోయిన్‌గా ఎదిగేలా చేసింది. కథానాయకులుగా, హీరోయిన్లుగా తెరపై అలరించడానికి ఎంతో శ్రమించాలి. కానీ వీరంతా పుట్టిన కొన్ని రోజులకే నటనతో తమ ప్రస్థానాన్ని మొదలుపెట్టి, తమ జీవితంలో సగానికి పైగా భాగం వెండితెరకు అంకితం చేశారు. కేవలం ఏడాది వయసు లోపే ఇండస్ట్రీలోకి వచ్చి, నేడు నటీనటులుగా మన హృదయాల్లో నిలిచిపోవడం నిజంగా ఒక అద్భుతమైన జర్నీ అనడంలో ఎలాంటి సందేహం లేదు.

## గ్రీకు అందాలతో సెగలు పుట్టిస్తున్న మలైకా అరోరా!



వరుస సినిమాలు, నిత్యం షూటింగ్ లతో బిజీగా గడిపేస్తూ తమకంటూ సమయాన్ని కేటాయించుకోలేక సతమతమవుతున్న ఎంతోమంది సెలబ్రిటీలు.. కాస్త సమయం దొరికితే చాలు వెకేషన్ కి వెళ్ళిపోవాలని చూస్తూ ఉంటారు. ముఖ్యంగా మన ఇండియన్ సెలబ్రిటీలు ఎక్కువగా విదేశాలను ఎంచుకుంటూ.. తమ ట్రిప్ లో భాగంగా నచ్చిన దేశానికి వెళ్ళిపోతూ ఎంజాయ్ చేస్తూ ఉంటారు. అక్కడ వారు ఎంజాయ్ చేయడమే కాదు.. ఆ ప్రాంతాలను మనకి కూడా పరిచయం చేస్తూ ఇంస్టాగ్రామ్ వేదికగా అలరిస్తున్నారు. టాలీవుడ్ మొదలుకొని బాలీవుడ్ వరకు ఎంతో మంది సెలబ్రిటీలు ఇలా పక్క దేశాలకు వెకేషన్ కి వెళ్ళిపోయి అక్కడి అందాలను పరిచయం చేస్తూ ఊహించని పాపులారిటీ సొంతం చేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే ఒక బ్యూటీ తన వెకేషన్ లో భాగంగా గ్రీకు దేశానికి వెళ్ళింది యూరోపియన్ అందాలను చూపిస్తూ ఇంస్టాగ్రామ్ వేదికగా సందడి చేసింది. 52 ఏళ్ల వయసులో కూడా నిత్యం యవ్వనంగా కనిపిస్తూ గ్లామర్ టచ్ తో కుర్రకారుకు నిద్ర లేకుండా చేస్తోంది ఈ ముద్దుగుమ్మ.ూశ్రీంశీ =ఖుఃస – థియేటర్లు ఎందుకు దొరకడం లేదు? తమిళ ప్రేక్షకుల పల్స్ మిస్ అవుతున్నామా? మలైకా అరోరాను చూస్తే అమ్మాయిలు సైతం కుళ్ళుకునేలా తన అందాలతో ఎప్పటికప్పుడు మెస్మరైజ్ చేస్తూ ఉంటుంది. ఇకపోతే తాజాగా ఇన్స్టాగ్రామ్ వేదికగా కొన్ని ఫోటోలను షేర్ చేసింది మలైకా.. అందులో భాగంగానే గ్రీక్ అందాలతో అభిమానులను ఆకట్టుకున్న ఈమె.. అక్కడ విలాసవంతమైన రిసార్ట్ అందాలను కూడా చూపించింది. బికినీను తలపించేలా డ్రస్సులు ధరించి తన గ్లామర్ టచ్ తో కుర్రకారు గుండెల్లో గుణపం దింపేసింది.. ఒకవైపు గ్లామర్ అందాలు మరొకవైపు గ్రీకు వేసవి సెలవుల్లో తన గ్లామర్ తో హీట్ పుట్టించేసింది మలైకా అరోరా. ఇక తాజాగా తన వెకేషన్ లో భాగంగా షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. వీజేగా తన కెరీయర్ ను మొదలుపెట్టి.. హోస్ట్ గా అవతరించి అందరి దృష్టిని ఆకట్టుకున్న మలైకా అరోరా.. నటి మాత్రమే కాదు డాన్సర్, మోడల్ గా కూడా మంచి పేరు సొంతం చేసుకుంది. 1990 నుండే స్పెషల్ సాంగ్ లకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచిన అరోరా మీడియాలో మాత్రం ఫిట్నెస్ ఐకాన్ గా గుర్తించబడింది. సల్మాన్ ఖాన్ సోదరుడు ప్రముఖ నటుడు, నిర్మాత అయిన అర్బాజ్ ఖాన్ ను వివాహం చేసుకున్న ఈమె తన భర్తతో కలిసి నిర్మాతగా అరంగేట్రం చేసింది. అమీర్ ఖాన్ దంగల్ చిత్రాన్ని అర్బాజ్ ఖాన్ ప్రొడక్షన్స్ సంస్థ నిర్మించిన విషయం తెలిసిందే. ఇక భర్తతో పలు చిత్రాలను నిర్మించిన ఈమె మధ్యలో విభేదాలు రావడంతో 2017లో అతడి నుంచి విడిపోయింది. ఒక కొడుకు కూడా ఉన్నారు.ూశ్రీంశీ =ఖుఃస – ప్రాణాలకు భరోసా: స్టంట్‌మన్‌ల పాలిట దేవుళ్లు ఈ స్టార్ హీరోలు ఇకపోతే మలైకా అరోరా తన సినిమాల కంటే కూడా వ్యక్తిగత కారణాలవల్లే ఎక్కువగా వార్తల్లో నిలిచింది. వయసులో తనకంటే చిన్న వారైనా అర్జున్ కపూర్ తో చాలాకాలం ప్రేమలో ఉన్నట్లు వార్తలు కూడా వినిపించాయి. ఇక తర్వాత ప్రముఖ వ్యాపారవేత్త , వజ్రాల వ్యాపారి అయినా హర్ష్ మెహతాతో డేటింగ్ లో ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. నిజానికి వీరు తమ బంధాన్ని అధికారికంగా ప్రకటించకపోయినా. బహిరంగ కార్యక్రమాలలో, విమానాశ్రయాలలో పలు వెకేషన్లలో తరచూ కలిసి కనిపిస్తుండడంతో సోషల్ మీడియాలో ఈ జంటపై విస్తృతంగా వార్తలు వినిపిస్తున్నాయి.





## కొరియన్ కనకరాజు మాస్ బాంబ్.. పెద్ద ప్లస్ అవుతుందా?

సినిమా ప్రమోషన్ లో ఒక్కోసారి టీజర్ కంటే పాటే ఎక్కువ హైప్ తీసుకొస్తుంది. ముఖ్యంగా మాస్ హీరోలకు అయితే స్పెషల్ సాంగ్ లేదా ఫుల్ ఎనర్జీ నంబర్ ప్రేక్షకుల్లో సినిమాపై అంచనాలను మరింత పెంచుతుంది. ఇప్పుడు మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ నటిస్తున్న కొరియన్ కనకరాజు విషయంలో కూడా అదే జరుగుతున్నట్లు కనిపిస్తోంది. ఇప్పటికే టీజర్ తో ఆసక్తి రేపిన మూవీంత్రం.. ఇప్పుడు రాసా గుమ్మడి అనే మాస్ సాంగ్ విడుదల చేయడానికి సిద్ధమైంది. జూలై 19న రిలీజ్ కానున్న ఆ పాటపై మూవీ యూనిట్ ప్రత్యేకంగా ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. సంగీత దర్శకుడు ఎస్. తమన్ అందించిన ఆ సాంగ్ కంప్లీట్ మాస్ బీట్ తో ఉండబోతుందని సమాచారం. మాస్ ప్రేక్షకులను టార్గెట్ చేస్తూ రూపొందించిన ఆ పాట సినిమాలో కీలక ఆకర్షణగా నిలుస్తుందనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం కొరియన్ కనకరాజుపై ప్రేక్షకుల్లో ఆసక్తి పెరగడానికి ప్రధాన కారణం టీజర్. రాయలసీమ నేపథ్యంలో కనిపించే కనకరాజు పాత్ర, ఆ తర్వాత వచ్చే సూపర్ నేచురల్ ట్విస్ట్, కొరియా కనెక్షన్ వంటి అంశాలు సినిమాపై క్యూరియాసిటీని పెంచాయి. ముఖ్యంగా వరుణ్ తేజ్ రెండు భిన్నమైన షేడ్స్ లో కనిపించనున్నాడని తెలుస్తుండడం ప్రేక్షకుల్లో చర్చకు దారి తీశాయి. ఇలాంటి సమయంలో విడుదలవుతున్న రాసా గుమ్మడి పాట సినిమాకు మరింత బూస్ట్ ఇవ్వొచ్చని అంతా భావిస్తున్నారు. ముఖ్యంగా మాస్ పాటలు సోషల్ మీడియాలో వైరల్ అయితే వాటి ఎఫెక్ట్ నేరుగా సినిమా ప్రమోషన్స్ పై కనిపిస్తుంది. రీల్స్, షార్ట్స్ రూపంలో పాట ప్రేక్షకుల దగ్గరకు వేగంగా చేరుకునే అవకాశం ఉంటుంది. ఆ పాటలో నటి దక్షా నగార్కర్ ప్రత్యేక ఆకర్షణగా కనిపించనుంది. స్పెషల్ సాంగ్ కావడంతో డ్యాన్స్ స్టెప్స్, విజువల్స్ పై కూడా చిత్రబృందం ఎక్కువ శ్రద్ధ పెట్టినట్లు తెలుస్తోంది. వరుణ్ తేజ్ లుక్, ఆయన డ్యాన్స్ మూవ్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంటాయని మేకర్స్ చెబుతున్నారు. వరుణ్ తేజ్ కెరీర్ లో ఆ సినిమా ప్రత్యేక ప్రాజెక్ట్ గా కనిపిస్తోంది. గతంలో ఆయన చేసిన చిత్రాలకు భిన్నంగా హారర్, కామెడీ, యాక్షన్ అంశాలను కలిపి ఈ కథను రూపొందించారు. దర్శకుడు మేర్లపాక గాంధీ తనదైన కామెడీ టచ్‌తో సినిమాను తెరకెక్కిస్తుండగా, యూవీ క్రియేషన్స్ భారీ స్థాయిలో నిర్మిస్తోంది. సినిమా విడుదలకు ఇంకా కొంత సమయం ఉన్నప్పటికీ, ఇప్పటికే టీజర్ మంచి స్పందన అందుకుంది. ఇప్పుడు రాసా గుమ్మడి పాట కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటే సినిమా చుట్టూ మరింత బజ్ ఏర్పడే అవకాశం ఉంది. ముఖ్యంగా మాస్ ఆడియన్స్ ను థియేటర్లకు రప్పించడంలో ఇలాంటి పాటలు కీలక పాత్ర పోషిస్తాయి. ఆగస్టు 7న విడుదల కానున్న కొరియన్ కనకరాజుకు ప్రస్తుతం ప్రమోషన్ల రూపంలో మంచి ఊపు కనిపిస్తోంది. టీజర్ తర్వాత ఇప్పుడు ఆ మాస్ సాంగ్ కూడా క్లిక్ అయితే.. సినిమా విడుదలకు ముందే వరుణ్ తేజ్ ఖాతాలో మరో స్ట్రాంగ్ ప్రమోషనల్ వెపన్ చేరినట్లే అవుతుంది. ప్రేక్షకులు మాత్రం ఇప్పుడు జూలై 19న వచ్చే రాసా గుమ్మడి పాట కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు



GODAVARI BHAVISHATH

# VAARTHA

GODAVARI SPECIAL BULLITIN

## Wangchuk Fast Enters Day 20: To Lead Parliament March on Monday



New Delhi: Educator and climate activist Sonam Wangchuk on Friday asserted that he would "stay alive till July 20 at any cost", even as his indefinite hunger strike entered its 20th day amid a warning from doctors that his prolonged fast has reached a critical stage. The Cockroach Janta Party's (CJP) protest at Jantar Mantar over alleged examination irregularities entered its 28th day, with Wangchuk urging people to ensure a massive turnout for the outfit's proposed march to Parliament on July 20. Addressing supporters at the protest site, Wangchuk acknowledged his weakening physical condition but said his resolve remained unshaken. "I am weak from the outside but very strong inside. I am sure all of you are strong from the inside, and outside too. We need this energy for July 20, when we will take out a peaceful march to Parliament. We will go together and present our plea in the temple of democracy," he said.

"I will stay alive till July 20 at any cost. If you don't come and July 20 is not successful, I will come back as a ghost," he said in a lighter vein, drawing cheers from the gathering. On Thursday, doctors attending to Wangchuk had warned that his condition had entered a critical stage due to the prolonged fast and that the next phase could be alarming, with the possibility of organ damage if the hunger strike continued.

Wangchuk, however, had refused to call off the fast, saying that ending it without any response from the government would send a wrong message. He maintained that the focus should now be on making the July 20 Parliament march a success. The issue has also reached the Delhi High Court, which directed authorities to monitor Wangchuk's health daily and provide medical assistance if his condition deteriorates.

Meanwhile, the CPI(ML) Liberation-affiliated All India Students' Association (AISA) said the condition of its members Neha, Manish and Aameen, who are also on an indefinite hunger strike at a separate stage of the protest site, had reached "severe stages". In a statement, AISA said Aameen was at risk of hypovolemic shock due to dehydration, Neha's random blood sugar level had fallen to a dangerous 49 mg/dL and Manish had lost more than 10 per cent of his body weight. "However, students are determined to remain in solidarity with Sonam Wangchuk until the government faces its crimes," the organisation said. The CJP has been demanding the resignation of Union Education Minister Dharmendra Pradhan and Rs 1 crore compensation for the families of students who allegedly died by suicide over alleged examination irregularities. The outfit has called for a peaceful march to Parliament on July 20, coinciding with the opening day of the Monsoon Session. The CJP protest began on June 20, while Wangchuk joined the agitation on June 28 and has remained on an indefinite hunger strike since. Pawan Khera Meets Wangchuk at Jantar Mantar Congress leader Pawan Khera on Friday met activist Sonam Wangchuk and other members of the Cockroach Janata Party protesting at Jantar Mantar here over alleged paper leaks, and expressed solidarity with them.The Cockroach Janata Party (CJP) has been holding a protest for over 25 days demanding Union Education Minister Dharmendra Pradhan's resignation over alleged irregularities in the NEET examination. Wangchuk joined the agitation on June 28 and has been on an indefinite fast since then. The Congress has already urged Wangchuk to end his hunger fast and said they were concerned about his health. The visit comes a day after former Delhi chief minister Arvind Kejriwal and Samajwadi Party leader Dimple Yadav met Wangchuk and others at Jantar Mantar. Yadav had urged the Centre to initiate dialogue with Wangchuk and address the demands raised by the CJP and accused the BJP-led Union government of remaining unmoved despite the ongoing hunger strike, and student deaths related to the alleged NEET paper leak. Congress general secretary K C Venugopal had on Thursday said the party has been making the demand for Pradhan's resignation for over a month. "We share the anguish and outrage that Shri Wangchuk ji feels, especially due to the lack of accountability within the Modi Government - for the collapse of the examination system in particular. "In view of his health condition, we appeal to Shri Wangchuk to end his fast. His concerns are our concerns and that of other Opposition parties as well. Rest assured, we will continue to confront the Modi government and demand the Education Minister's resignation," Venugopal had said on X.

## SC Allows Release of Animated Film Mahaprabhu Jagannath Post Lord Jagannath Yatra

New Delhi: The Supreme Court on Friday permitted the all India release of animated film 'Mahaprabhu Jagannath' on or after July 28 post Lord Jagannath Yatra festivities. A bench of Justices BV Nagarathna and R Mahadevan noted that the animated movie was based on a web series already released on Youtube, and that the Central Board of Film Certification (CBFC) had granted clearance for its screening. The film producers had challenged an order of the Orissa High Court which restrained Ele Animations Pvt Ltd from releasing the film, which was scheduled to hit theatres on Friday.

Solicitor General Tushar Mehta, appearing for the State, said the Yatra has commenced on Thursday in Odisha and other parts of the country. The high court had observed that the objections raised over its portrayal of Lord Jagannath require detailed judicial scrutiny before the film can be exhibited. The high court bench had passed the interim order while hearing a public interest litigation filed by Mahesh Kumar Sahu of Angul, along with Dr Pramod Kumar Acharya of Puri and Umashankar Acharya of Nimapada. The petition sought cancellation of the film's certification by the CBFC and a direction restraining its public screening in Odisha. The petition objected to the fictional depiction of Lord Jagannath's childhood, dialogue, and battle sequences, contending that they were contrary to the Skanda Purana, Brahma Purana and long-standing temple traditions.

# US Says it has Ended its Latest Round of Airstrikes Targeting Iran



Select Deccan Chronicle Now Washington: The U.S. military said early Friday that it had ended its latest round of airstrikes targeting Iran, the sixth night in a row of strikes on the Islamic Republic, as fighting over the Strait of Hormuz intensifies. The U.S. military's Central Command said it hit "coastal surveillance and air defense sites, military logistics infrastructure and maritime capabilities," without elaborating. Bridges in particular came under attack, with at least seven people being killed, according to Iranian state television.

## Sunetra Pawar Pulls Up Tatkare Over Maharashtra CM Meeting Amid NCP Merger Buzz



Mumbai: Signs of unease have reportedly emerged within the ruling NCP after Deputy Chief Minister Sunetra Pawar questioned Maharashtra party president Sunil Tatkare over his late-night meeting with Chief Minister Devendra Fadnavis at Varsha on Tuesday, sources said. The development comes amid speculation triggered by Opposition NCP (SP) leader Jayant Patil's presence in the meeting with Mr Fadnavis the same night. However, Mr Tatkare on Thursday denied reports of any rift, saying he shares the same cordial equation with Ms Pawar as he did with Ajit Pawar.

The meeting fuelled speculation that the Sharad Pawar-led NCP could back the BJP-led National Democratic Alliance (NDA) on the proposed Delimitation Bill in Parliament, while also reviving talk of a possible rapprochement between the two rival NCP factions. According to the sources, NCP national president and Deputy Chief Minister Sunetra Pawar expressed strong displeasure with Maharashtra unit chief Sunil Tatkare during a party meeting on Wednesday for not informing her in advance about Tuesday night's meeting with Mr Fadnavis.

The speculation intensified after Mr Patil met Mr Fadnavis at his official residence, Varsha, on Tuesday night. Tatkare and NCP working president Praful Patel were also reportedly present at the meeting with the Chief Minister, triggering fresh speculation about a possible reconciliation between the two rival NCP factions that split in 2023 after Ajit Pawar joined the NDA. The sources claimed that the issue figured prominently at a meeting held at the Deputy Chief Minister's official residence, Devgiri, on Wednesday morning. Besides Sunetra Pawar and Tatkare, the meeting was attended by Parth Pawar, ministers Chhagan Bhujbal and Hasan Mushrif, along with other senior party leaders. "Sunetra Pawar questioned Mr Tatkare over why she had not been informed in advance about the meeting with the Chief Minister. She is learnt to have expressed displeasure that such an important political development took place without her knowledge," the sources said.

Mr Tatkare reportedly explained that he and Praful Patel decided to attend the meeting after learning that Jayant Patil was scheduled to meet Mr Fadnavis. He is learnt to have told Sunetra Pawar that their presence was intended to prevent any misunderstanding between the Chief Minister and the Ajit Pawar-led NCP over the evolving political situation, particularly amid reports that the Sharad Pawar-led NCP could support the Delimitation Bill.

Sources said that Sunetra Pawar remained unconvinced and asked why neither Mr Tatkare nor Mr Patel considered it necessary to inform her before attending the meeting. "Didn't you think it was important to inform me in advance? Ms Pawar asked Mr Tatkare," said the sources. As reports of the alleged differences surfaced in the media, Mr Tatkare dismissed the reports of any rift within the party. Speaking with reporters, the Maharashtra NCP chief said, "I share the same cordial relationship with Sunetra Vahini as I do with Ajit Dada. There is no misunderstanding or resentment between us." The controversy comes amid persistent speculation over leadership issues within the Ajit Pawar-led NCP.

## Modi Flags Off India's First Hydrogen-powered Train from Haryana's Jind




Jind (Haryana): Prime Minister Narendra Modi on Friday flagged off India's first hydrogen-powered train connecting Jind to Sonipat in Haryana from the railway station here. With this, India has joined a select group of countries that have operational hydrogen-powered trains and marks an important step towards the adoption of clean and sustainable mobility in the railway sector. The 89-km distance between Jind and Sonipat will be covered in two hours, with the train halting at 12 intermediate stations.

Railway Minister Ashwini Vaishnaw, Haryana Governor Ashim Kumar Ghosh and Chief Minister Nayab Singh Saini were among those present at the Jind railway station for the flagging off ceremony. The prime minister waved as the train, which also had many school children onboard, chugged off from the Jind railway station. Designed, engineered and integrated in India, the train has been developed using indigenous technology, reflecting the country's growing capabilities in advanced railway engineering. The train, styled in a striking sky-blue and white colour scheme, is powered by hydrogen fuel cell technology, which converts hydrogen into electricity to propel the train. The process produces only water vapour as a by-product, resulting in zero carbon emissions during operation. Compared to diesel trains, they eliminate tailpipe emissions, lower dependence on fossil fuels and fossil fuel imports, and operate with significantly less noise.

Unlike conventional electric trains, they do not require continuous overhead electrification infrastructure, as electricity is generated onboard through hydrogen fuel cells, making them a clean and efficient solution. The use of green hydrogen also reduces dependence on electricity generated from fossil fuel-based thermal power plants, supporting India's transition to sustainable transport. India's hydrogen train features a 10-coach configuration, making it among the longest hydrogen-powered passenger trains developed so far. Its 3,200 HP propulsion system makes it one of the most powerful hydrogen-powered trainsets in operation.

# వారాహి అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తజనం

**నవరాత్రుల నేపథ్యంలో భారీ ఏర్పాట్లు : ఈవో. పి. శ్రీనివాస్**



కాకినాడ సిటీ జూలై 17 జి ఎస్ బి వార్త : కాకినాడ రూరల్ పరిధిలోని కొవ్వూరు వారాహి అమ్మవారి ఆషాఢ గుప్త నవరాత్రి ఉత్సవాలు భక్తి, ఆధ్యాత్మికత, సనాతన ధార్మిక సంప్రదాయాల వైభవానికి ప్రతీకగా అత్యంత ఘనంగా కొనసాగుతున్నాయి. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మహోత్సవాలకు రాష్ట్రం నలుమూలల నుంచి వేలాదిగా భక్తులు తరలివస్తూ జగన్మాత శ్రీ వారాహి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. గడచిన మూడు రోజుల్లోనే సుమారు 30 వేల నుంచి 40 వేల మంది భక్తులు అమ్మవారి దర్శనం పొందినట్లు కొవ్వూరు వారాహి దేవస్థానం ఏకైక ధర్మకర్త, కార్యనిర్వాహణాధికారి పి. శ్రీనివాస్ తెలిపారు. జూలై 24 వరకు కొనసాగనున్న ఆషాఢ గుప్త నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని పేర్కొన్న ఆయన, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అన్ని విభాగాల సమన్వయంతో పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టినట్లు వెల్లడించారు. దర్శన ఏర్పాట్లు, తాగునీరు, పారిశుద్ధ్యం, భద్రత, వాహనాల పార్కింగ్, వైద్య సదుపాయాలు, క్యూలైన్ల నిర్వహణ వంటి ప్రతి అంశంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని వివరించారు. భక్తులు అమ్మవారి దర్శనంతో పాటు ఆధ్యాత్మిక అనుభూతిని పొందేలా ప్రతిరోజూ నిత్య అన్నదాన కార్యక్రమాన్ని నిరంతరాయంగా నిర్వహిస్తున్నామని పి. శ్రీనివాస్ తెలిపారు. "అన్నదానం మహాదానం" అనే భారతీయ ధార్మిక సంప్రదాయాన్ని కొనసాగిస్తూ ప్రతి భక్తుడికి ప్రసాద భోజనం అందించేలా దేవస్థానం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఆషాఢ గుప్త నవరాత్రులు శక్తి ఆరాధనకు అత్యంత విశిష్టమైన కాలంగా భావిస్తారని, ఈ పర్వదినాల్లో వారాహి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తే ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సకల శుభఫలితాలు కలుగుతాయని పండితులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో కొవ్వూరు వారాహి క్షేత్రం ఆధ్యాత్మిక కాంతులతో కళకళలాడుతుండగా, భక్తులందరికీ సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు ఈఓ పి. శ్రీనివాస్ స్వయంగా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ దేవస్థాన పరిపాలనలో సమర్థతను చాటుతున్నారు. భక్తి, సేవ, సంప్రదాయాల సమ్మేళనంగా కొనసాగుతున్న ఈ ఉత్సవాలు కొవ్వూరు వారాహి క్షేత్ర మహిమను మరింత చాటిచెబుతున్నాయి.

# కోనసీమ జిల్లాలో ఘనంగా ముగిసిన రెండు రోజుల కొబ్బరి నార (కాయర్) వ్యాపార అవగాహన సదస్సు



అమలాపురం (జిఎస్ బి వార్త) : డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కొబ్బరి ఆధారిత పరిశ్రమల అభివృద్ధికి, యువతలో స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన పెంపొందించేందుకు కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ , కాయర్ బోర్డు సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు రోజుల "కొబ్బరి నార వ్యాపార అవకాశాలు, ప్రభుత్వ పథకాలు మరియు ప్రదర్శన" (Workshop on Coir Business Opportunities, Government Schemes & Expo) సదస్సు శుక్రవారంతో విజయవంతంగా ముగిసింది. జూలై 16, 17 తేదీల్లో నిర్వహించిన ఈ సదస్సుకు జిల్లా నలుమూలల నుంచి పారిశ్రామికవేత్తలు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువ పారిశ్రామికవేత్తలు, కొబ్బరి ఆధారిత పరిశ్రమలపై ఆసక్తి కలిగిన యువత, రైతులు, వివిధ శాఖల అధికారులు విశేషంగా హాజరయ్యారు. రెండు రోజుల పాటు నిర్వహించిన సాంకేతిక సదస్సులు, ప్రత్యక్ష ప్రదర్శనలు, నిపుణుల ప్రసంగాలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమాలు పాల్గొన్న వారిని విశేషంగా ఆకట్టుకున్నాయి. సదస్సు ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీమతి వై. ఖోమ్ నైడియా దేవి మాట్లాడుతూ, జిల్లాలో కాయర్ పరిశ్రమల అభివృద్ధికి ఈ సదస్సు ఒక కీలక వేదికగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వాములైన కాయర్ బోర్డు, మీవీజు అధికారులు, శిక్షకులు, నిపుణులు, సమన్వయకర్తలు, పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ఆమె ప్రత్యేక అభినందనలు తెలిపారు. రెండు రోజుల పాటు నిర్వహించిన శిక్షణలో పాల్గొన్న వారు కాయర్ పరిశ్రమల స్థాపన, ఆధునిక యంత్రాల వినియోగం, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ, నాణ్యత ప్రమాణాలు, మార్కెటింగ్ విధానాలు, ఎగుమతి అవకాశాలు, ప్రభుత్వ సబ్సిడీలు, రుణ సదుపాయాలు, స్వయం ఉపాధి పథకాలపై సమగ్ర అవగాహన పొందారని ఆమె పేర్కొన్నారు. జిల్లాలో పారిశ్రామికవేత్తల నుంచి డిమాండ్ ఉన్నట్లయితే భవిష్యత్తులో కూడా ఇలాంటి అవగాహన సదస్సులు, నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలు మరిన్ని నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. గ్రామీణ యువత, మహిళలు స్వయం ఉపాధి వైపు అడుగులు వేయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని ఆమె అన్నారు. కేవలం కొబ్బరి నార పరిశ్రమలకే పరిమితం కాకుండా, జిల్లాలో సమృద్ధిగా లభించే అరటి, ఇతర వ్యవసాయ ఉత్పత్తులు, సహజ వనరుల ఆధారంగా అనుబంధ పరిశ్రమల స్థాపనకు కూడా ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తుందని ఆమె స్పష్టం చేశారు. స్థానికంగా లభించే ముడి పదార్థాలను వినియోగించి విలువ ఆధారిత ఉత్పత్తులు తయారు చేయడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు స్థానిక ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. పరిశ్రమల స్థాపనలో నైపుణ్యాభివృద్ధి (Skill Upgradation), వ్యాపార విస్తరణ (Business Upgradation), ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, ఆర్థిక సహాయం, మార్కెటింగ్, బ్రాండింగ్ తదితర అంశాల్లో ప్రభుత్వం, సంబంధిత శాఖలు సంపూర్ణ సహకారం అందిస్తాయని ఆమె భరోసా ఇచ్చారు. పరిశ్రమలు స్థాపించాలనే ఆసక్తి ఉన్న యువత, మహిళలు, రైతులు సంబంధిత అధికారులను సంప్రదించి ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సదస్సులో కాయర్ బోర్డు నిపుణులు కాయర్ పరిశ్రమల ప్రస్తుత పరిస్థితి, దేశీయ, అంతర్జాతీయ మార్కెట్ అవకాశాలు, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ, నాణ్యత ప్రమాణాలు, ఎగుమతుల ప్రాధాన్యత, వ్యాపార విస్తరణకు అనుసరించాల్సిన వ్యూహాలపై సమగ్రంగా వివరించారు. మీవీజు అధికారులు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలు, సబ్సిడీలు, బ్యాంకు రుణాలు, క్రెడిట్ గ్యారంటీ, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలపై పాల్గొన్న వారికి అవగాహన కల్పించారు. మహిళా పారిశ్రామికవేత్తలు తమ అనుభవాలను పంచుకుంటూ కాయర్ పరిశ్రమల ద్వారా ఉపాధి, ఆదాయ వృద్ధికి ఉన్న అవకాశాలను వివరించారు. ప్రదర్శనలో కాయర్‌తో తయారు చేసిన వివిధ విలువ ఆధారిత ఉత్పత్తులు, అలంకరణ వస్తువులు, గృహోపకరణాలు, ఉద్యానవన ఉత్పత్తులు, పర్యావరణ హిత ఉత్పత్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సదస్సు ముగింపు సందర్భంగా పాల్గొన్న పారిశ్రామికవేత్తలు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువత తమ సందేహాలను నిపుణులను అడిగి నివృత్తి చేసుకున్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను జిల్లాలో తరచూ నిర్వహించాలని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కాయర్ బోర్డు ప్రతినిధులు, మీవీజు అధికారులు, జిల్లా పరిశ్రమల కేంద్రం అధికారులు, స్థానిక మహిళా పారిశ్రామికవేత్తలు, వివిధ శాఖల అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువత మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# రాజేంద్ర జైన్ భవన్‌లో ఘనంగా జైన్ సాధ్వీజీల చాతుర్మాస ప్రవేశం



కాకినాడ సిటీ జూలై 17 జి ఎస్ బి వార్త : కాకినాడ నగరంలోని శ్రీ రాజేంద్ర జైన్ భవన్‌లో జైన్ సాధ్వీజీల చాతుర్మాస ప్రవేశ కార్యక్రమం శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. శుక్రవారం అమ్మవారి రోజు కావడంతో ఈ కార్యక్రమానికి కాకినాడతో పాటు వివిధ ప్రాంతాల నుండి జైన్ సమాజ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై సాధ్వీజీల ఆశీస్సులు అందుకున్నారు. చాతుర్మాస దీక్షలో భాగంగా ఐదుగురు జైన్ సాధ్వీజీలు నేటి నుండి కార్తీక పౌర్ణమి వరకు కాకినాడలోని శ్రీ రాజేంద్ర జైన్ భవన్, శ్రీ ఆరాధన భవన్‌లలో నివసిస్తూ ఆధ్యాత్మిక కార్యక్రమాలునిర్వహించనున్నారు.?ఈ సందర్భంగా జైన్ బ్యాంకర్స్ అండ్ మర్చంట్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు భవర్లాల్ జైన్ మాట్లాడుతూ ఈ చాతుర్మాస కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు), అమన్ జైన్, బచ్చు శేఖర్‌లతో పాటు జైన్ సమాజ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తాను గత 53 సంవత్సరాలుగా జైన్ బ్యాంకర్స్ అండ్ మర్చంట్స్ అసోసియేషన్‌కు గౌరవ అధ్యక్షుడిగాసేవలందిస్తున్నానని పేర్కొన్న ఆయన, భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు సహకారం కొనసాగించాలని కోరారు. భక్తులంతా ఈ కార్యక్రమాల్లో పాల్గొని జైన్ సాధ్వీజీలు, జైన్ మునుల ఆశీర్వాదం పొందాలని ఆకాంక్షించారు.?ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తిపూర్వకంగా సాగిన ఈ కార్యక్రమంలో జైన్ సమాజ ప్రముఖులు, సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఉభయగోదావరి బీఈడీ కళాశాలల యాజమాన్య అధ్యక్షుడిగా డాక్టర్ బి. సువర్ణ కుమార్ ఎన్నిక

**హన్నా కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో ఘన సత్కారం**



గోకవరం జూలై 17. జి ఎస్ బి వార్త : ఆదికవి నన్నయ యూనివర్సిటీ పరిధిలోని ఉభయగోదావరి జిల్లాల బీఈడీ కళాశాలల యాజమాన్యసంఘంఅధ్యక్షుడిగా హన్నా కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ చైర్మన్ డాక్టర్ బి. సువర్ణ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విద్యారంగంలో ఆయన అందించిన సేవలు, కళాశాలల అభివృద్ధికి చేస్తున్న కృషిని గుర్తిస్తూ ఈ బాధ్యతలను అప్పగించినట్లు యాజమాన్య ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా గోకవరం హన్నా కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో కళాశాల సిబ్బంది,అధ్యాపకులు, విద్యార్థులు డాక్టర్ బి. సువర్ణ కుమార్‌ను సాలువా కప్పి, పూలమాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన నాయకత్వంలో ఉభయగోదావరి జిల్లాల్లో బీఈడీ విద్య మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. డాక్టర్ బి. సువర్ణ కుమార్ మాట్లాడుతూ, తనపై ఉంచిన విశ్వాసానికి అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, బీఈడీ కళాశాలల అభివృద్ధి, విద్యా ప్రమాణాలపెంపు,యాజమాన్యాల సమస్యల పరిష్కారం కోసం సమిష్టిగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరావు, ప్రసాద్, తులసి కుమారి, శ్రీను, రాజేష్, రాజు, శివరామకృష్ణ, వై.వి.ఎస్. నారాయణ, దుర్గాప్రసాద్, శ్రీకాంత్ తదితరులు పాల్గొని డాక్టర్ బి. సువర్ణ కుమార్‌కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# శ్మశాన వాటికల ప్రత్యేక పరిశుభ్రత...



సామర్లకోట, జూలై 17, జి ఎస్ బి వార్త : సామర్లకోట పట్టణంలోని అన్ని శ్మశాన వాటికలను పరిశుభ్రంగా, సౌకర్యవంతంగా ఉంచే లక్ష్యంతో ప్రతి నెల మూడవ శుక్రవారం ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సామర్లకోట మున్సిపల్ కమిషనర్ ఎన్. కనకారావు తెలిపారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు పట్టణంలోని శ్మశాన వాటికల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించిన పురపాలక సంఘం, శుక్రవారం ప్రత్యేక శుభ్రత కార్యక్రమాన్ని చేపట్టింది. కమిషనర్ ఆదేశాల మేరకు ప్రతి శ్మశానానికి కేటాయించిన పారిశుద్ధ్య కార్మికులు, శానిటేషన్ కార్యదర్శులు చెత్త తొలగింపు, పొదలు, కలుపు మొక్కల నిర్మూలనతో పాటు పరిసరాల పరిశుభ్రత పనులు నిర్వహించారు. పట్టణంలోని 10 శ్మశాన వాటికల్లో శానిటేషన్ సిబ్బంది మొక్కలు, తుప్పలు, చెత్తాచెదారం తొలగించి పరిశుభ్రం చేశారు. కార్యక్రమాన్ని కమిషనర్ కనకారావు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ బడుగు శ్రీకాంత్ లు పరిశీలించి సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే 12వ సచివాలయ పరిధిలోని పుట్టా సూరిబాబు నివాసం సమీపంలోని శ్మశాన వాటికను సందర్శించి జరుగుతున్న పనులను పరిశీలించారు. శ్మశాన వాటికల నిర్వహణ కోసం కమిటీలను ఏర్పాటు చేసి, వాటి ఆధ్వర్యంలో అన్ని శ్మశానాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రతి నెల మూడవ శుక్రవారం ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాలను నిరంతరం నిర్వహించి, పట్టణంలోని అన్ని శ్మశాన వాటికలను పరిశుభ్రంగా, సుందరంగా ఉంచేందుకు పురపాలక సంఘం కట్టుబడి పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు.

# ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన సద్వినియోగం చేసుకోవాలి



యు కొత్తపల్లి జూలై 17(జిఎస్ బి వార్త ) రైతన్నలు ఖరీఫ్ 2026 కు సంబంధించి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొత్తపల్లి మండల వ్యవసాయ అధికారి వి జోగిరాజు పేర్కొన్నారు పంటల బీమా పథకం జూలై 15 నుండి ఆగస్టు 15 వరకు నమోదు చేసుకోవడానికి అవకాశం ఉందన్నారు. అకాల వర్షాలు ప్రకృతి వైపరీత్యాలు తదితర కారణాలవల్ల రైతు నష్టపోకుండా ఉండేందుకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం భరోసా అన్నారు. ఎకరానికి రైతు 760 రూపాయలు చెల్లిస్తే 38 వేల రూపాయలు బీమా వర్తిస్తుంది కాకినాడ జిల్లాకు సంబంధించి ఐసిఐసిఐ, లంబార్డు బీమా కంపెనీ ద్వారా ఇన్సూరెన్స్ కవరేజ్ జరుగుతుందన్నారు.పట్టాదారు పాసు బుక్కు, ఆధార్ కార్డు,బ్యాంక్ అకౌంటు, మొబైల్ నెంబరులతో

# సామాజిక సేవకు గుర్తింపు : శైలజ శ్యామ్‌కు 'దుర్గాబాయి దేశ్‌ముఖ్ అవార్డు' ప్రదానం




కాకినాడ సిటీ జూలై 17 జి ఎస్ బి వార్త : మహిళా సాధికారత, విద్యా సేవలు, సామాజిక సంక్షేమ కార్యక్రమాల్లో విశేష కృషి చేస్తున్న శ్యామ్ ఇన్‌స్టిట్యూట్ అధినేత శైలజ శ్యామ్ ప్రతిష్ఠాత్మక 'దుర్గాబాయి దేశ్‌ముఖ్ అవార్డు' అందుకున్నారు. కాకినాడ విద్యుత్‌నగర్‌లోని ఐడల్ కాలేజీలో ఆల్ ఇండియా ఉమెన్స్ కాన్ఫరెన్స్ (AIWC) ఆధ్వర్యంలో నిర్వహించిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్సీ కర్రీ పద్మశ్రీ చేతుల మీదుగా ఆమెకు ఈ అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా శైలజ శ్యామ్‌ను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్సీ కర్రీ పద్మశ్రీ ఆమె చేతుల మీదుగా అవార్డు ప్రధానోత్సవం అందించారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కర్రీ పద్మశ్రీ మాట్లాడుతూ భారతీయ మహిళా సాధికారత, విద్య, సామాజిక సంక్షేమ రంగాల్లో దుర్గాబాయి దేశ్‌ముఖ్ అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. దుర్గాబాయి దేశ్‌ముఖ్ ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గ్రామీణ బాలికలకు నాణ్యమైన విద్యను అందించడం, అట్టడుగు వర్గాల మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారానే నిజమైన మహిళా సాధికారత సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.మహిళలు తమపై జరిగే అన్యాయాలకు వ్యతిరేకంగా ధైర్యంగా గళం విప్పాలని, చట్టపరమైన మార్గాల్లో హక్కులను సాధించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. విద్యా రంగంతో పాటు మహిళల సంక్షేమం, సామాజిక సేవల్లో శైలజ శ్యామ్ అందిస్తున్న నిరంతర కృషిని గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ~ా×ఔజ అధ్యక్షురాలు భాను శేషు, ఐడల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ డి. శ్రీకాంత్, వి.వి. లక్ష్మి, డాక్టర్ మాధవి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్లు అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

**జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్**



కాకినాడ,జూలై 17:(జిఎస్ బి వార్త) : చౌక ధరల దుకాణాల రేషన్ డీలర్ల ద్వారా లబ్ధిదారులకు సకాలంలో,నిర్ణీత సమయం లో సరుకులు అందేలా నిరంతరం పర్యవేక్షణ ఉండాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ పౌరసరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు జిల్లాలో పౌరసరఫరాల శాఖ పనితీరు,నిత్యా వసరాల పంపిణీ వ్యవస్థపై శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రత్యేక సమీక్షా సమావేశం జేసి అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా పౌరసరఫరాల అధి కారులు, సివిల్ సప్లైస్ డిప్యూటీ తహశీల్దార్లతో జరిగిన ఈ సమావేశంలో జేసి మాట్లాడుతూ ...ప్రజా పంపిణీ వ్యవస్థలోని కీలక అంశాలపై పలు స్పష్ట మైన ఆదేశాలు జారీ చేశారు. క్షేత్రస్థాయిలో అధికారులు మరింతబాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. మండల స్థాయి నిత్యావసర సరుకుల నిల్వ కేంద్రాల వద్ద సరుకుల భద్రత, స్టాక్ రిజిస్టర్ల నిర్వహణ పక్కాగా ఉండాలని గోదాములలో సరుకుల రాకపోకలను ఎప్పటిక ప్పుడు నిశితంగా పర్యవేక్షించాలన్నారు.చౌక ధరల దుకాణాల రేషన్ డీలర్ల ద్వారా లబ్ధిదారులకు సకాలంలో,నిర్ణీత సమయం లో సరుకులు అందేలా నిరంతరం పర్యవేక్షణ ఉండాలన్నారు.పంపిణీలో పారదర్శకతతో పాటు ఖచ్చితమైన తూకాలు పాటించాలన్నారు. ప్రతి లబ్ధిదారుడికి ఖచ్చితమైన బరువుతో రేషన్ సరుకులు అందజేయాలన్నారు.తూకం లో ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యత్యాసాలురాకూడదన్నారు..వే-బ్రిడ్జిలు, తూనికలు మరియు కొలతలకు సంబంధించి తలెత్తుతున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.. వే-బ్రిడ్జిలు మరియు ఈ-పాస్ యంత్రాల పనితీరు ను తరచుగా తనిఖీ చేయాలన్నారు పౌర సరఫరాల వ్యవస్థలో ఎక్కడైనా అవకత వకలు, అక్రమాలు జరిగినట్లుతేలితే సంబంధిత బాధ్యుల పై కఠిన చర్యలు తప్పవని జేసి గట్టిగా హెచ్చరించారు.? ఈ సమీక్షా కార్యక్రమంలో డీఎస్ఓ లక్ష్మీ ప్రసన్న మరియు ఇతర సంబంధిత అధి కారులు పాల్గొన్నారు.

# "చిన్నతనం నుంచి కర్తవ్యం పట్ల బాధ్యత ఉండాలి"




పెద్దాపురం, జూలై 17, జి ఎస్ బి వార్త : విద్యార్థులు చిన్నతనం నుంచి కర్తవ్యం పట్ల భాధ్యత కలిగి ఉండాలని18వ ఆంధ్ర బెటాలియాన్ మచిలీపట్నం కామాండింగ్ అధికారి కల్నాల్ రూపేష్ అవస్తి పిలుపునిచ్చారు. పెద్దాపురం శ్రీ ప్రకాష్ సినర్జీ పాఠశాలలో, విద్యార్థులకు నాయకత్వ బాధ్యతలు అప్పగించు వేడుక (ఇన్వెస్టిచర్ సెర్మనీ) శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 18వ ఆంధ్ర బెటాలియన్, మచిలీపట్నం కమాండింగ్ అధికారి కల్నల్ రూపేష్ అవస్తి విచ్చేశారు. వారితో పాటు శ్రీ ప్రకాష్ సినర్జీ పాఠశాలల డైరెక్టర్ సిహెచ్ విజయ్ ప్రకాష్, జాయింట్ సెక్రెటరీ చిట్టూరి సమీరా, పాఠశాల సీనియర్ ప్రిన్సిపాల్ యమ్.వి.వి.యస్ మూర్తి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు చోళ, కాకతీయ, మరాఠా, మౌర్య అనే నాలుగు విభాగాలు మరియు పాఠశాల యన్.సి.సి. విద్యార్థులు నిర్వహించిన కవాతును తిలకించి వారికి నాయకత్వ నిర్వాహణ బాధ్యతలను ముఖ్య అతిథి అందజేసారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన రూపేష్ అవస్తి మాట్లాడుతూ విద్యార్థుల కవాతు ప్రదర్శన ఎంతో ఆకట్టుకుందని, చాలా ప్రొఫెసనల్ గా చేసారని చెబుతూ ఈ రోజు నుంచి వీరందరి బాధ్యత మరింత పెరిగిందని, ఈ బాధ్యతలు నిర్వర్తించడానికి ఎంపికయినవారు తమ తోటి విదార్థులను కూడా బాధ్యతాయుతంగా తీర్చి దిద్దాలని ఈ నాయకత్వ భాధ్యతను ముందు పాఠశాల నుంచి మొదలు పెట్టి తరువాత సమాజం నుంచి, దేశం నుంచి చేయాలని ఆకాంక్షించారు. ఎలాంటి కార్యక్రమం చేయడంలోనైనా, విద్యార్థులను సర్వతోముఖాభివృద్ధి కలుగజేయడంలో శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల డైరెక్టర్ సి హెచ్. విజయ్ ప్రకాష్ ఎప్పుడూ ముందు వుంటారన్నారు. పాఠశాల డైరెక్టర్ సిహెచ్. విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ ఈ రోజు ఇక్కడ ఎంపిక అయిన విదార్థులు అందరూ మిగతా విద్యార్థుల అందరిలో 'ధైర్యగుణం' 'క్షమాగుణం' ఉండేలా చూడాలని చెబుతూ "ఇప్పటి విద్యార్థులు రేపటి మహానీయులు అవుతారని, ఎందుకంటే ఇప్పటి మహానీయులంతా ఒకప్పటి విద్యార్థులే" అన్న విషయాన్ని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకడమిక్ మరియు మీడియా కో ఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## షైనిగ్ స్టార్ అవార్డులకు ముగ్గురు నవోదయ విద్యార్థులు ఎంపిక



కాజులూరు: (జి.ఎస్.పి వార్త) జులై 17 : 2025-2026 విద్యా సంవత్సరానికి ప్రభుత్వం ప్రకటించిన షైనిగ్ స్టార్ అవార్డులకు తమ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్టు గొల్లపాలెం నవోదయ పాఠశాల కరస్పాండెంట్ డివివిఎస్ఎన్ మూర్తి తెలిపారు. శుక్రవారం పాఠశాలలో విద్యార్థులకు జరిగిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ గత 10 వ తరగతి పరీక్షలలో మండలంలో అత్యధిక మార్కులు సాదించిన ఆరుగురు విద్యార్థులకు విద్యాశాఖ షైనిగ్ స్టార్ అవార్డులు ప్రకటించిందన్నారు. తమ పాఠశాలకు చెందిన గొల్లపల్లి గంగావర్షిత 583/600 మార్కులతో మండలం ప్రథమ స్థానంలోనూ, డివివిఎస్ ధరణిప్రణీత 574/600 మార్కులతో మండలం ద్వితీయ స్థానంలోనూ, ఎస్ జాస్మిన్వేస్ 571/600 మార్కులతో మండలం నాలుగవ స్థానంలోనూ మార్కులు సాదించి ప్రస్తుతం షైనిగ్ స్టార్ అవార్డులకు ఎంపికయ్యారన్నారు. అవార్డులకు ఎంపికై విద్యార్థులకు ఉపాధ్యాయ సిబ్బంది, తల్లితండ్రులు, సహచర విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## సామర్లకోట మున్సిపాలిటీకి స్పెషల్ గ్రేడ్ గుర్తింపు...



సామర్లకోట, జూలై 17, జి ఎస్ బి వార్త : సామర్లకోట మున్సిపాలిటీ స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీల జాబితాలోకి తెస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు శుక్రవారం ఈ ఉత్తర్వులు మున్సిపాలిటీకి చేరాయి. ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్ కనకారావు మాట్లాడుతూ సామర్లకోట మున్సిపాలిటీలో జనాభా 65 వేలకు దాటడంతోపాటు మున్సిపాలిటీ వార్షిక ఆదాయం రూ. 6 నుంచి 8 కోట్లకు పెరిగిన కారణంగా ఈ రెండు అంశాలను పరిగణలోకి తీసుకొని సామర్లకోట మున్సిపాలిటీకి స్పెషల్ గ్రేడ్ గుర్తింపు అందించినట్టు చెప్పారు. పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప చేసిన కృషితో కేవలం 15 రోజుల వ్యవధిలోనే స్పెషల్ గ్రేడ్ గుర్తింపు డిఎంఏ ద్వారా జారీ కావడం ఆనందదాయకమని కమిషనర్ కనకరావు అన్నారు.

## నీటి వృథాను నివారిస్తూ ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు




అమలాపురం, జూలై 17, 2026:(జిఎస్ బి వార్త) : గోదావరి డెల్టా తీర ప్రాంతమైన ధవలేశ్వరం బ్యారేజ్ నుంచి చివరి ఆయకట్టు వరకు నీటి వృధాను నివారిస్తూ ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో గోదావరి భవనం నందు జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు జిల్లా కలెక్టర్ రావిరాల మహేష్ కుమార్ తో కలిసి జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. జలవనరుల శాఖ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ సెంట్రల్ డెల్టా వాటర్ మేనేజ్మెంట్ పర్యవేక్షణలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కొత్తపేట పి గన్నవరం అమలాపురం మమ్మిడివరం నియోజకవర్గాలలో లొల్ల లాకులు, పలివెల ముక్కామల నడిపూడి సమనస అన్నం పల్లి లాకులు, హెడ్ స్లూయిస్ లు కాలువలను తనిఖీ చేసి పర్యవేక్షించడం జరిగిందన్నారు. ఈ పర్యవేక్షణ ఉద్దేశించి గోదావరి డెల్టా ప్రాంతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక హృదయం అని, ప్రస్తుత పరిస్థితులలో సూపర్ ఎల్ నినో ప్రభావం వలన వర్షపాతం లోటు ఉందని అయినప్పటికీ రైతులు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఖరీఫ్ సీజన్లో సాగునీరు పంపిణీ చివరి ఆయకట్టు వరకు అందే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మార్చి ఏప్రిల్ మాసాలలో సాగు నీరు ఖరీఫ్ పంట కు అందుబాటులో ఉండేదని, అయినప్పటికీ సీలేరు నుంచి 15 వేల క్యూస్కెలు నీరు విడుదల చేయడం ఇదే మొదటి సారి అని తెలియజేశారు. 70 సంవత్సరాలు చరిత్ర కలిగిన గోదావరి లోటు వర్షపాతం కలిగి ఉండడం మన ఆందోళనకరమని, గోదావరి కేర్ సిటీ నుంచి నాలుగో ఐదు కూస్కెలు జూలై మాసాల్లో తాగునీరు విడుదల చేయడం జరిగిందన్నారు. గోదావరి నుంచి ఎంత ఇన్ ఫ్లో అవుట్ ఫ్లో కాలువులకి సాగునీరు అందుతుందా లేదా ఇరిగేషన్ అధికారులు నీటి సంఘ నాయకులు రెవెన్యూ అధికారులు సమన్వయం చేసుకొని ఈ సమస్యపై అధికమించాలని కోరారు. కాలువల దగ్గర ఎక్కడ లాకులు షట్టర్స్ పనితీరు, రీడింగ్స్, గ్రీజ్, లాకుల మరమ్మతులు వంటి వాటిపై ఇరిగేషన్ అధికారులతో చర్చించడం జరిగిందన్నారు. సంక్షోభం వచ్చిందంటే కూటమి ప్రభుత్వ ముందు ఉంటుందని తెలియజేశారు ధవలేశ్వరం బ్యారేజ్ నుంచి చివరి ఆయకట్టు ప్రాంతం వరకు కాలువల నీటి పరిమాణాన్ని పరిశీలిస్తూ లాకులు ఎక్కడికక్కడ ఇన్స్పెక్షన్ చేస్తూ ఇరిగేషన్ అధికారులకు నీటి సంఘం నాయకులకు దిశా మార్గాన్ని తెలియజేస్తూ పర్యవేక్షణ చేయడం జరిగిందన్నారు. లోటు వర్షపాతం గోదావరి ప్రవాహం అంచనా వేసి సమగ్ర వాటర్ మేనేజ్మెంట్ తో 14 వేల 700 నీరు అందిస్తున్నాం. అయినప్పటికీ దిగువ ప్రాంతాలైన ఖరీఫ్ పంటలకు నీటి ఎద్దడి ఎదుర్కొంటున్నాం. ఇరిగేషన్ అధికారులతో సమీక్షించి నీటి ప్రవాహం ఎక్కువ ఉన్న ప్రాంతంలో అదుపు చేసి దిగువ ప్రాంతాలకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. 70 శాతం కాలువల నుండి పది శాతం వర్షపాతం నీరు అందిస్తుందన్నారు. 74 కోట్ల 24 లక్షల వ్యయంతో లొల్లి లాకులు పనుల పురోగతిపై చర్చించడం జరిగిందన్నారు. కాలువుల్లో కూడికతీత కలుపు మొక్కలు తొలగింపు పనులను వేగవంతం చేసి నీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా చూడాలన్నారు. వరదలు వరదలు భారీ వర్షాల సమయంలో అప్రమత్తంగా ఉండి ప్రజలకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టి డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచి నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని తక్షణమే పరిష్కరించేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని, సాగునీటి నిర్వహణలో నాణ్యత ప్రమాణాల పాటిస్తూ పనులను నిర్మిత గడువులో పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా ప్రధాన పంట కాలువ నిర్మాణం జరిగిన బ్రిడ్జిలు వద్ద పేరుకుపోయిన కూడికను తొలగించి నీటి ప్రవాహం లోతట్టు ప్రాంతాలకు చేరే విధంగా ఇరిగేషన్, ఆర్ అండ్ బి నేషనల్ హైవే అధికారులు పంచాయితీ రాజ్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చివరి ఆయకట్టు వరకు నీరు అందాలని అధికారులకు సూచించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, రాజోలు ఎమ్మెల్యే దేవర వరప్రసాద్, అమ్ముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు ప్రాజెక్ట్ చైర్మన్ బొబ్బల శ్రీనివాస్ ఇరిగేషన్ అధికారులు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నగదు రహిత వైద్యం రోగులకు అందించాలి



కాకినాడ, (జిఎస్ బి వార్త ) : ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో డా. ఎన్.టి.ఆర్. వైద్య సేవ పథకం పటిష్టంగా అమలు పరచాలని దీనిలో భాగంగా నగదు రహిత వైద్యం రోగులకు అందించాలని, లేనిచో వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరీంద్ర ప్రసాద్ హెచ్చరించారు. శుక్రవారం కలెక్టరేట్ లో నిర్వహించిన డా. ఎన్.టి.ఆర్. వైద్య సేవ డిస్ట్రిక్ డిసిప్లినరీ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఆసుపత్రులలో డా. ఎన్.టి.ఆర్. వైద్య సేవ పథకం పటిష్టంగా అమలు పరచాలని దీనిలో భాగంగా నగదు రహిత వైద్యం రోగులకు అందించాలని, లేనిచో వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా హాస్పిటల్ కి చికిత్సలు నిరాకరిస్తే కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. అటువంటి పిర్యాదులు ఏమైనా వస్తే రిజిస్టర్ చేయమని ఫీల్డ్ సిబ్బందిని ఆదేశించారు. డా. ఎన్.టి.ఆర్. వైద్య సేవ పేషెంట్ల పట్ల వైద్య సేవలకు డబ్బులు వసూలు చేసినందుకు గాను 5 ఆసుపత్రులకు 3,13,970/- రూపాయలు పెనాల్టీ విధించడం జరిగింది. ఈ సమావేశం లో డి.ఎం.హెచ్.ఓ డా. కె. అనిత,డి.సి.హెచ్.ఎస్ డా. కె. మహేశ్వర రావు,డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్-డా. ఎన్.టి.ఆర్. వైద్య సేవ డా. పి. రాధాకృష్ణ,డిస్ట్రిక్ట్ మేనేజర్-డా. ఎన్.టి.ఆర్. వైద్య సేవ కె. నవీన్,మరియు ఆరోగ్యశ్రీ సిబ్బంది పాల్గొన్నారు.

## 24న మెగా పేరెంట్ టీచర్ మీటింగ్




కాకినాడ, (జిఎస్ బి వార్త ) : ఈనెల 24 న అత్యంత ప్రతిష్టాత్మకంగా మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ నునిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్ విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నుండి మండలాలఎంపీడిఓ లు, ఎంఈఓ లు తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మెగాపేటియం, సైనింగ్ స్టార్స్ సన్మాన కార్యక్రమం పై జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లోవిద్యాప్రమాణాలను మెరుగు పరచడానికి, విద్యా ర్థుల ప్రగతి లో తల్లి దండ్రులనుభాగస్వాములను చేయడానికి రాష్ట్ర ప్రభు త్వం మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ అనే వినూత్న కార్యక్రమాన్ని ఈనెల 24న అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందన్నారు. గతంలో కార్పొరే ట్ పాఠశాలలకే పరిమితమైన ఈ విధానాన్ని, ప్రభుత్వ పాఠశాలల్లో విప్లవాత్మక మార్పుల కోసం విస్తృతంగా అమలు చేస్తున్నారన్నా రు.? విద్యార్థుల చదువు, క్రమశిక్షణ కేవలం ఉపా ధ్యాయులదే కాకుండా, తల్లిదండ్రుల బాధ్యత కూడా అనే భావనను పెంపొందించడం ప్రధాన ఉద్దేశమన్నారు...పాఠశాలలో మౌలిక వసతులు, ఉపాధ్యాయుల బోధనా తీరుపై తల్లి దండ్రుల నుంచి ప్రత్యక్షంగా ఫీడ్‌బ్యాక్ సేక రించాలన్నారు.??ఏక కాలంలో మెగా పేరెంట్ టీచర్ సమావేశాలు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలు, ఎయిడెడ్, అన్-ఎయిడెడ్ పాఠశాలలు మరియు జూనియర్ కళాశాలల్లో ఒకే రోజు నిర్వహించాలన్నారు. అధిక సంఖ్యలో తల్లిదం డ్రులు వారి పిల్లల విద్యా సామర్థ్యాలను తెలుసుకునేందుకు విచ్చేస్తారని వారికి అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు.నిర్వహణ పారదర్శకత కోసం ప్రతి పాఠశాల తాలూకు హాజరు వివరాలు, ఫొటోలు, వీడి యోలను ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన లీప్ యాప్ ద్వారా అప్‌లోడ్ తో డిజిటల్ పర్యవేక్షణ చేస్తారన్నారు. ఈ సమా వేశంలో? విద్యార్థుల విద్యా విషయక ప్రగతి, క్లాస్ రూమ్ ప్రవర్తన, సామాజిక అవగాహనలను తెలియ జేసే సమగ్ర ప్రగతి పత్రాలను తల్లిదండ్రులకు నేరుగా అందజేస్తారన్నారు తక్కువ మార్కులు వచ్చే విద్యార్థులనుశిక్షించకుండా,వారి బలహీనతలను గుర్తించి పునాదిని ఎలా బలోపేతం చేయాలో ఉపాధ్యాయులు,తల్లి దండ్రులు కలిసి చర్చిస్తార న్నారు.. పిల్లలు ఇంట్లో చదువుకునేలా తల్లి దండ్రులు ఎలాంటి వాతావరణాన్నికల్పించాలో ఉపాధ్యాయులు సూచనలు ఇస్తారన్నారు. మెగా పీటీఎం అనేది కేవలం ఒక సమావేశంలా కాకుండా,ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేసే ఒక జిల్లా స్థాయి పండుగలా నిర్వహించాలన్నారు. ఈనెల 24న మెగాపేటియం మార్గదర్శకాలుకు అనుగుణంగా పండగ వాతావరణం లో నిర్వహించాలన్నారు . దాతల సహకారంతో మౌనికవసతులు కల్పించాలన్నారు.లీప్ యాప్ ద్వారా విద్యా పురోగతికి చర్యలు తీసుకోవాలన్నారు ప్రజా ప్రతినిధులను మెగాపే టియంకు ఆహ్వానించా లన్నారు.ఈ కార్యక్రమాన్ని కేవలం అకాడమిక్ కార్య క్రమం గానే గుర్తించాలని సైనింగ్ స్టార్ అభిప్రాయా లను వేదికపై వెల్లడించే విధంగా చర్యలు తీసు కోవాలన్నారు. సైనింగ్ స్టార్ సన్మాన కార్యక్రమాన్ని ఈనెల 20వ తేదీ సోమవారం ఆయా పాఠశాలలో జూనియర్ కళాశాలలో నిర్వహించా లన్నారు. ఈ వేడుకలు నిర్వహణలో తక్కిన విద్యార్థులు సైనింగ్ స్టార్స్ ను చూసి మోటివేషన్ అవుతారని ఆయన ఆశా భావం వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా 138 మంది వివిధ కేటగిరిలో పదవ తరగతి విద్యార్థులను , 35 మంది జూనియర్ ఇంటర్ విద్యార్థులను సైనింగ్ స్టార్స్ గా ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రమేష్ సమగ్ర శిక్ష ఏపీసి సత్యనారాయణ తదిత రులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించడమే ప్రజా దర్బార్ లక్ష్యం : ఎమ్మెల్యే వనమాడి కొండబాబు

కాకినాడ, (జిఎస్ బి వార్త ) : ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించడమే ప్రజా దర్బార్ లక్ష్యమని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు. శాసనసభ్యులు క్యాంపు కార్యాలయం జగన్నాధపురం నందు వనమాడి కొండబాబు శుక్రవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలను స్వయంగా స్వీకరించి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడం కూటమి ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని, ప్రజలు నుండి వచ్చిన ప్రతి వినతిని బాధ్యతాయుతంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని కొండబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చీణా కూటమి శ్రేణులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## -పిఠాపురం నియోజకవర్గ స్థాయి ఒక నెల -ఒక గ్రామం - నాలుగు సందర్శనలు కార్యక్రమానికి 65 అర్జీలు..

### - జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్



పిఠాపురం (జిఎస్ బి వార్త) : పిఠాపురం పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన అర్జీల పట్ల వివిధ శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించి, సత్వర పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. "ఒక నెల - ఒక గ్రామం - నాలుగు సందర్శనలు" కార్యక్రమం వరుసగా రెండో వారం శుక్రవారం పిఠాపురం ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (పాడా) కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, పాడా పీడీ ఎన్.వి.శివ రామ్ ప్రసాద్ ఇతర అధికారులతో కలిసి పిఠాపురం నియోజకవర్గం నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు, దరఖాస్తులను స్వీకరించారు. ప్రధానంగా రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీరాజ్, గృహనిర్మాణం, వైద్య ఆరోగ్యం, విద్యుత్, పౌర సరఫరాలు, వ్యవసాయం, ఆర్‌డబ్ల్యూఎస్, ఆర్ అండ్ బి, ఎండోమెంట్స్, కార్మిక, డీఆర్‌డీఏ, కాలుష్య నియంత్రణ, గనులు, భూగర్భ, ఎక్సైజ్ తదితర శాఖలకు చెందిన 65 అర్జీలు అందాయి. ఈ అర్జీలు ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ తక్షణమే సమగ్ర పరిశీలన చేసి గడువులోపు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ.. గౌరవ ఉప ముఖ్యమంత్రి వర్యుల ఆదేశాల మేరకు నియోజకవర్గ స్థాయి గ్రీవెన్స్ కార్యక్రమాన్ని పిఠాపురంలో నిర్వహించడం జరిగుతుందన్నారు. పిఠాపురం నియోజకవర్గస్థాయిలో ఈ వారం నిర్వహించిన ఒక నెల - ఒక గ్రామం - నాలుగు సందర్శనలు కార్యక్రమాని 65 అర్జీలను స్వీకరించామన్నారు. గత వారంలో స్వీకరించిన అర్జీలతో కలిపి, పెండింగ్ ఉన్న వాటిలో సుమారు 15 అర్జీలను ఇప్పటికే పరిష్కరించామని, మిగిలిన సమస్యలను మండల, డివిజన్ స్థాయి అధికారుల సమన్వయంతో వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించమన్నారు. ప్రధానంగా సర్వే సమస్యలు, భూ విస్తీర్ణంలో తేడా, డ్రైనేజీలు, రోడ్ల అవసరాలపై ఎక్కువ అర్జీలు వచ్చాయని జిల్లా కలెక్టర్ వివరించారు. వీటిని క్షుణ్ణంగా పరిశీలించి సకాలంలో తగిన పరిష్కారాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ అర్జీలకు సంబంధించిన పరిష్కార నివేదిక పాడా కార్యాలయానికి పంపించాలన్నారు. ఈ వారం అందిన అర్జీలను వచ్చే శుక్రవారం నాటికి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పాడా పరిధిలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ సమీక్ష: పిఠాపురం ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ - పాడా కింద చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్.. సమీక్ష నిర్వహించారు. పాడా కింద పిఠాపురం నియోజకవర్గం లో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులలో తప్పనిసరిగా పురోగతి కనబరచాలన్నారు. ఫ్లాటేడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్, పీహెచ్సీ, విద్యుత్, దేవాదాయ, నగరవణాలు, పాఠశాలలో వివిధ మౌలిక సదుపాయాలు కల్పన, సీసీ రోడ్లు, డ్రైన్లు వంటి పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఈ పనులకు వివధ పథకాల ద్వారా నిధులు మంజూరు చేస్తామని, అలాగే ఇప్పటికే మంజూరైన పనులు టెండర్ స్థాయిలో ఉన్నాయన్నారు. కొన్ని ఇరిగేషన్ పనులను డిఎంఎఫ్ ద్వారా మంజూరు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. అధికారులు ఈ పనులన్నిటిపైన ప్రత్యేక దృష్టి పెట్టి, నిర్దేశించిన లక్ష్యంలోపు నిర్మాణ పనులు పూర్తిచేసి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం కమిషనర్ ఎస్.టి.రాజేశ్వర రావు, డిడిఓ పి.వాసుదేవరావ్, ఏపీడీ వశంత మాధవి పిఠాపురం నియోజకవర్గంలోని మిగిలిన మండలాలు తహశీల్దార్లు,ఎంపీడిఓ లు,పురపాలక కమిషనర్లు, డివిజన్, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శనివారం జనసేన పార్లమెంటరీ పార్టీ సమావేశం

(జిఎస్ బి వార్త) : పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో అనుసరించిన విధివిధానాలు, చర్చల్లో ప్రస్తావించాల్సిన అంశాలపై పార్టీ ఎంపీలకు జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేయనున్నారు. శనివారం సాయంత్రం హైదరాబాద్ లో పవన్ కళ్యాణ్ పార్టీ ఎంపీలతో సమావేశం అవుతారు. పార్లమెంట్ వర్షా కాల సమావేశాల్లో చర్చకు రానున్న బిల్లులు, వాటిపై జనసేన విధానాన్ని పవన్ కళ్యాణ్ వివరిస్తారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి ప్రయోజనం కలిగించే అంశాల ప్రస్తావనపై దిశానిర్దేశం చేస్తారు. ఈ సమావేశంలో లోక్ సభ సభ్యులు వల్లభనేని బాలశౌరి, టి.ఉదయ్ శ్రీనివాస్ , రాజ్యసభ సభ్యుడు లింగమనేని రమేశ్ పాల్గొంటారు.

## దళితవాడల్లో సమస్యలపై ప్రజాసంఘాల సామాజిక శంఖారావం



కరప (జిఎస్ బి వార్త) : సామాజిక శంఖారావం దళితవాడల్లో సమస్యలపై ప్రజాసంఘాల సర్వే. తాగునీరు, రోడ్లు, ఉపాధి హామీ సమస్యలపై ఆవేదన. దళితవాడల్లో సమస్యలపై ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సామాజిక శంఖారావం కార్యక్రమంలో భాగంగా ఐద్వా రాష్ట్ర నాయకురాలు రమణి, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సంజయ్ ఆధ్వర్యంలో కరప నక్కవారిపేట దళితవాడలో ప్రజల సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు తమ సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. పేటలో తాగునీరు సక్రమంగా రావడం లేదని, జల్ జీవన్ మిషన్ కింద ఇప్పటికీ అందరి ఇళ్లకు కుళాయి కనెక్షన్లు ఇవ్వలేదని తెలిపారు. సరఫరా అవుతున్న తాగునీటిలో క్రిమికీటకాలు కనిపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రోడ్లు పల్లంగా ఉండటంతో వర్షపు నీరు నిల్వ ఉండి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఉపాధి హామీ పథకంలో గత సంవత్సరం, ఈ సంవత్సరం పనిచేసిన కొందరు కూలీలకు ఇప్పటికీ వేతనాలు జమ కాలేదని ఫిర్యాదు చేశారు. దళితవాడల్లో నెలకొన్న ఈ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని ప్రజాసంఘాల నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా కార్యకర్తలు మహాలక్ష్మి,సత్యవతి, పి మధుర పాల్గొన్నారు.

## సత్యదేవుని సన్నిధిలో బీసీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సత్యనారాయణ

అన్నవరం, (జి ఎస్ బి వార్త), జులై - 17: కాకినాడ జిల్లా అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి రత్నగిరికి శుక్రవారం బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ, గత దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్. సత్యనారాయణ విచ్చేసారు.ఆలయం వద్ద ఆయనకు ఆలయాధికారులు, అర్చకులు ఘనస్వాగతం పలుకగా ఈసందర్భంగా ఆయన సత్యదేవుని ప్రధానాలయంలో సత్యదేవున్ని దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆస్థాన వేధ పండితులు వీరికి వేధాశీర్వచనం గావించగా, ప్రొటోకాల్ సీనియర్ అసిస్టెంట్ ఎం. ఎల్.గణపతి సత్యదేవుని ఫొటో, ప్రసాదం అందజేశారు.టెంపుల్ ఇన్స్ స్పెక్టర్ వర్రే బాబూరావు, రిటైర్డ్ ఆర్ఐ భాస్కర ప్రసాద్, ఏఈ కృష్ణ తదితరులు ఉన్నారు.

Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.